www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -348 గురువారం 26 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**ఇంధన ధరల్లో కూడా మార్పులు లేవు**

**దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ సరఫరా**


**బ్లాక్ మార్కెటింగ్‌పై దాడులు కొనసాగిస్తున్నాం**

**పైప్డ్ గ్యాస్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో దానికే ప్రాధాన్యం**

**ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ మరోమారు ప్రకటన**



**న్యూఢిల్లీ, మార్చి 25,ప్రజావినికిడి**
పైపులతో నేచురల్ గ్యాస్ కు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని, పెట్రోల్, డీజిల్‌కు దేశంలో ఎలాంటి కొరత లేదని, ఇంధనం ధరల్లో కూడా మార్పు లేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ బుధవారంనాడు ప్రకటించింది. వదంతులు నమ్మవద్దని కోరింది. గృహావసరాల కోసం వందశాతం పీఎన్‌జీ సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ తెలిపారు. ఈ మేరకు నోటీఫికేషన్ ఇచ్చామని, నిర్దిష్ట కాలపరిమితి లోపు దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ మౌలిక వసతుల అభివృద్ధి జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో ఎల్పీజీ, ఇంధనం కొరతపై ఆందోళనలను ప్రస్తావిస్తూ, ప్రజలు ఎలాంటి వదంతులు నమ్మవద్దని, **మిగతా 2లో...**



# సిరిసిల్ల నేతన్నలను కాపాడండి


## విద్యుత్ బాకాయిలు మాఫీ చేయండి

## డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ వినతి

**హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను చుట్టుముట్టిన విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిరిసిల్ల పవర్‌లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్ బకాయిలు, సర్‌చార్జిల భారంపై తుమ్మలకు సమగ్రమైన వినతి పత్రాన్ని అందజేసి, వాటిని మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. **2లో...**

# వందేమాతరం పాడటం తప్పనిసరి కాదు

**: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**



2లో.

# పెళ్లి వేడుకలో ఇరు రాష్ట్రాల సిఎంలు

**ఘనంగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్తె వివాహం**

**హాజరై ఆశీర్వదించిన సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి**



**గుంటూరు, మార్చి 25,ప్రజావినికిడి**
గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చిన్న కుమార్తె వివాహానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. గుంటూరులోని శ్రీకన్వెన్షన్‌లో నాగసాయి వైదీప్తి- కెవిన్ రామ్ వివాహం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎంలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అనిత, సంధ్యారాణి, సవిత, పలువురు ఎమ్మెల్యేలు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.





# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

**27న శ్రీరామనవమి రోజు పార్టీ పేరు ప్రకటన**

2లో.

# అమ్రాబాద్ గిరిజనులకు పూర్తి అండ

**వారికి ప్రత్యామ్నాయ కాలనీ నిర్మాణం**

**ఒక్కో కుటుంబానికి 15లక్షల పరిహారం**

**నగదు అందచేసిన డిప్యూటి సిఎం భట్టి**

**హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి**
అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో నివసిస్తున్న గిరిజనుల పునరావాసానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల అభీష్టం మేరకే పునరావాసం చేపడుతున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదటి దశలో నాలుగు గ్రామాలకు చెందిన 417 కుటుంబాలకు పునరావాసం కల్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా అసెంబ్లీ కౌన్సిల్ హాల్‌లో 14 గిరిజన కుటుంబాలకు**మిగతాది 2లో...**





# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

**ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి**

2లో.

# యుద్ధం ముగింపు కోసం యత్నాలు



**ఇరాన్‌కు 15 డిమాండ్‌లు ముందు పెట్టిన ట్రంప్**

**450 కిలోల యురేనియం అప్పగింత ముఖ్యం**



**వాషింగ్టన్ మార్చి 25,ప్రజావినికిడి**
పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్‌తో అమెరికా ముమ్మరంగా చర్చలు జరుపుతోంది. ఇందులోభాగంగానే కాల్పుల విరమణ కోసం 15 పాయింట్లతో కూడిన ప్రణాళికను అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు పంపినట్లు తెలుస్తోంది. అదే సమయంలో పశ్చిమాసియాకు అదనపు బలగాలను పంపించేందుకు అమెరికా సిద్ధమవుతుండటం గమనార్హం.
ఈ శాంతి ప్రణాళికను పాకిస్థాన్ ప్రతినిధుల ద్వారా అమెరికా ఇరాన్ (ఎసజీని)కు పంపించినట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ కథనం రాసింది. ఈ సీజ్‌ ÷ర్ ఎ÷-లాన్ గురించి ఇజ్రాయెల్‌కు అగ్రరాజ్యం ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. అయితే,**మిగతా 2లో...**

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై



2లో.

**నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల**

**-పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా**

**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు**

**-ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి**

# 28న ఏపి అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

## అమరావతి రాజధానిపై తీర్మానం చేయనున్న అసెంబ్లీ

**అమరావతి,మార్చి 25,ప్రజావినికిడి**

ఈ నెల 28వ తేదీన ఏపీ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఈ మేరకు సమావేశం నిర్వహిస్తున్నట్లు నోటిఫికేషన్ విడుదల అయింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేశారు. 28వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయనుంది. అసెంబ్లీ ఆమోదించిన ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు

విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదన్నది పార్లమెంట్ రికార్డుల్లో స్పష్టంగా ఉండేలా కేంద్రం ద్వారా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాలకు కేంద్రం నుంచి రూ.15 వేలకోట్లు, హడ్కో ద్వారా మరో రూ.11 వేలకోట్లు సమకూరుస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. అమరావతితో అసెంబ్లీ, హైకోర్టు, ఐదు టవర్ల ఐకానిక్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, ప్రజలు పైకి వెళ్లి నగరం మొత్తాన్ని చూడవచ్చని తెలిపారు.

# వందేమాతరం పాడటం తప్పనిసరి కాదు

**న్యూఢిల్లీమార్చి 25,ప్రజావినికిడి**

ప్రభుత్వ, అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం 'వందేమాతరం' పాడాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ సర్క్యులర్ కేవలం సలహా పూర్వకమైనదే తప్ప, తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. అందులో ఎలాంటి శిక్షార్హమైన చర్యలు పేర్కొననందున, ఈ పిటిషన్‌పై విచారణ తొందరపాటు అవుతుందని అభిప్రాయపడింది. భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ ఏడాది జనవరి 28న కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ కేవలం సలహా మాత్రమేనని, దాన్ని పాటించకపోతే శిక్షలు ఉంటాయని ఎక్కడా చెప్పలేదని ధర్మాసనం పేర్కొంది. "ఒకవేళ శిక్షార్హమైన చర్యలు తీసుకుంటే లేదా దీన్ని తప్పనిసరి చేస్తే అప్పుడు విచారిస్తాం. ప్రస్తుతానికి ఇందులో అలాంటివేమీ లేవు" అని కోర్టు వ్యాఖ్యానించింది.

పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే, సర్క్యులర్‌లో శిక్షలు లేకపోయినా ఇది పరోక్ష ఒత్తిడికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వందేమాతరం పాడటానికి లేదా గౌరవ సూచకంగా నిలబడటానికి నిరాకరించే వారు సామాజిక వివక్షను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన వాదించారు. "దేశభక్తిని బలవంతంగా రుద్దలేరు. వ్యక్తిగత అంతరాత్మను కాపాడాల్సిన బాధ్యత రాజ్యాంగంపై ఉంది" అని ఆయన నివేదించారు.

అయితే, పిటిషనర్ వ్యక్తం చేస్తున్న ఆందోళనలు ప్రస్తుతానికి ఊహాజనితమేనని ధర్మాసనం అభిప్రాయపడింది. ఒకవేళ ఎవరిపైనైనా శిక్షార్హమైన చర్యలు తీసుకున్నా లేదా వివక్ష చూపినా, అప్పుడు మళ్లీ కోర్టును ఆశ్రయించవచ్చని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. విద్యాసంస్థలు, బహిరంగ సభల్లో వందేమాతరం పాడాలని కేంద్రం సర్క్యులర్‌లో సూచించింది. ఇది కేవలం జాతీయ గేయంపై గౌరవాన్ని పెంపొందించడానికేనని, చట్టబద్ధంగా అమలు చేయాలనే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

వందేమాతరం స్ఫూర్తి గురించి ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభలో ప్రస్తావించడం గమనార్హం. బంకించంద్ర చటోపాధ్యాయ 1875లో రచించిన ఈ గేయం, స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను ఏకతాటిపై నడిపించిందని కొనియాడారు. రవీంద్రనాథ్ ఠాగూర్ స్వరపరిచిన ఈ గీతాన్ని 1896లో కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు. 1950లో అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ దీనికి జాతీయ గేయం హోదా కల్పించారు.

# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

## 27న శ్రీరామనవమి రోజు పార్టీ పేరు ప్రకటన

**హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.

--------

# సిరిసిల్ల నేతన్నలను కాపాడండి

**మొదటి పేజీ తరువాయి**

. ఈ మేరకు అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రిని కలిసి ఒక లేఖను అందజేశారు.

సిరిసిల్ల పట్టణం రాష్ట్ర వస్త్ర పరిశ్రమకు గుండెకాయ వంటిదని, గతంలో ఇక్కడ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన చేదు జ్ఞాపకాలను కేటీఆర్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో 25 హెచ్.పి. వరకు విద్యుత్ సబ్సిడీ పెంచడం వల్ల పరిశ్రమ నిలదొక్కుకుందని, అయితే ప్రస్తుతం విద్యుత్ అధికారులు విధిస్తున్న 'బ్యాక్ బిల్లింగ్' భారం వల్ల వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆయన వివరించారు. 2016 నుంచి 2024 వరకు ఉన్న కాలానికి సంబంధించి సుమారు 127 ఎస్.ఎస్.ఐ యూనిట్లపై అధికారులు రూ. 19 కోట్ల బ్యాక్ బిల్లింగ్ భారం మోపారని, అది సర్‌చార్జిలతో కలిపి ఇప్పుడు రూ. 38 కోట్లకు చేరిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ భారీ బకాయిలను చెల్లించలేక అనేక యూనిట్లు మూతపడటంతో పాటు, ఇటీవల కాలంలో ఆర్థిక ఇబ్బందులతో 13 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లుల భారాన్ని మానవీయ కోణంలో రద్దు చేసి నేతన్నను అదుకోవాలన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను, కార్మికుల ఉపాధిని రక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరుతూ కింద పేర్కొన్న అంశాలపై విజ్ఞప్తి చేశారు:? సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న బ్యాక్ బిల్లింగ్ మరియు సర్‌చార్జి మొత్తాలను పూర్తిగా మాఫీ చేయాలి. పాత బకాయిలతో సంబంధం లేకుండా, పరిశ్రమకు నిరంతరాయంగా విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా ఆదేశాలుఇవ్వాలి.కార్మికులు మళ్లీ ఆత్మహత్యల బాట పట్టకుండా తక్షణ ఆర్థిక వెసులుబాటు కల్పించాలి. సిరిసిల్ల నేతన్నల సమస్య కేవలం ఒక ప్రాంతానిది కాదని, అది వేలాది కుటుంబాల మనుగడకు సంబంధించినదని కేటీఆర్ గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి, త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.కెటిఅర్ గారితోపాటు ఏంఏల్సీ ఎల్ రమణ గారు కూడా ఉన్నారు

# దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**మొదటి పేజీ తరువాయి**

ప్యానిక్ బైయింగ్‌కు పాల్పడవద్దని కోరారు. రిఫైనరీలు గరిష్ట సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, ఏటా 26 కోట్ల టన్నుల రిఫైనరీ సామర్థ్యం మనకు ఉందని చెప్పారు. గత రెండు రోజులుగా రిటైల్ ఔట్‌లెట్‌లు, పెట్రోల్ బంకుల వద్ద పెద్దఎత్తున జనం క్యూలు కడుతుండటం తమ దృష్టికి వచ్చిందని, అయితే ఆందోళన అవసరం లేదని, దేశంలో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని చెప్పారు. పెట్రోల్, డిజిల్ ధరలు కూడా పెరగబోవడం లేదని వివరించారు. వలస కార్మికులకు ప్రాధాన్యతా క్రమంలో 5 కిలోల సిలెండర్లు అందిస్తామని సుజాతా శర్మ తెలిపారు. 26 రాష్ట్రాలకు 22,000 టన్నుల ఎల్పీజీ కేటాయించామన్నారు. మంగళవారంనాడు 30,000 ఐదు కేజీల సిలెండర్లు ఇచ్చామని చెప్పారు. బ్లాక్‌మార్కెటింగ్, అక్రమ నిల్వలకు కళ్ళెం వేసేందుకు 2,700 దాడులు జరిపామని, 2,000 సిలెండర్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. గ్యాస్ రీఫిల్ బుకింగ్ గడువు పెంపుపై వస్తున్న వార్తలు నిజం కాదనీ, గ్యాస్ బుకింగ్ సమయాల్లో ఎలాంటి మార్పులూ లేవనీ సుజాత శర్మ వివరించారు. కనెక్షన్‌తో సంబంధం లేకుండా పట్టణ ప్రాంతాల్లో రీఫిల్ బుకింగ్‌కు 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు ఎప్పటిలాగానే కొనసాగుతుందని సుజాత శర్మ స్పష్టం చేశారు. ఇదిలావుంటే పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్‌పీజీ కొరతను అధిగమించడం సహా గ్యాస్ పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పైప్డ్ న్యాచురల్ గ్యాస్(పీఎన్‌జీ) సరఫరా అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వెంటనే దానికి మారాలని ఆయా వినియోగదారులకు సూచించింది. లేనిపక్షంలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్(ఎల్‌పీజీ) సరఫరాను నిలిపివేస్తామని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులిచ్చింది. దేశంలో పీఎన్‌జీని ప్రోత్సహించే దిశగా ముందడుగు వేస్తున్న కేంద్రం.. ఈ మేరకు 3 నెలల గడువు నిర్దేశిస్తూ ఆదేశాలు జారీచేసింది. పీఎన్‌జీ సౌకర్యం అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని ఎల్‌పీజీ సిలిండర్లను మౌలిక సదుపాయాలు లేని ఏరియాలకు మళ్లించడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమని కేంద్రం స్పష్టం చేసింది. పీఎన్‌జీకి మారడం వల్ల రీఫిల్ బుక్‌చేసే అవసరముండదు. దీంతోపాటు నిరంతర గ్యాస్ సరఫరా అందుబాటులో ఉంటుంది. అయితే.. పీఎన్‌జీ సరఫరాలో సాంకేతిక సమస్యలు, ఇంటికి పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వడం అసాధ్యమైన సందర్భంలో మాత్రమే ఎల్‌పీజీ సరఫరా కొనసాగుతుంది.కానీ.. దానికి పీఎన్‌జీ గ్యాస్ కంపెనీ నుంచి నిరభ్యంతర పత్రంతప్పనిసరి.

మేరకు పీఎన్‌జీ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు పలు చర్యలు చేపట్టింది కేంద్రం. పైప్డ్ గ్యాస్ లైన్‌కు నిర్ణీత గడువులోగా అధికారులు అనుమతులు మంజూరు చేయాలి. నిర్దేశిరచిన ఫీజుకంటే ఎక్కువ వసూలు చేయకూడదు. హౌసింగ్ సొసైటీలు లేదా భూయజమానులు కూడా పైపులైన్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదు. అలాంటి సందర్భాలేమైనా తలెత్తితే ఆ ప్రాంతానికి ఎల్‌పీజీ సరఫరాను నిలిపివేయడం సహా సంబంధిత వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది ప్రభుత్వం. వీటి అమలును పర్యవేక్షించడం సహా సమ్మతిని నిర్ధారించేందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డ్ నోడల్ అథారిటీకి బాధ్యతలు అప్పగించింది.

# యుద్ధం ముగింపు కోసం యత్నాలు

**మొదటి పేజీ తరువాయి**

ఈ కథనాలపై వైట్‌హౌస్ నుంచి స్పందన రాలేదు. యుద్ధం ముగింపు కోసం ఈ ప్రణాళికలో టెహ్రాన్‌కు కొన్ని షరతులు విధించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నిలిపివేసే ప్రయత్నంలో భాగంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇరాన్‌కు 15 సూత్రాలతో కూడిన వివరణాత్మక కాల్పుల విరమణ ప్రతిపాదనను పంపినట్లు తెలుస్తోంది. పలు అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఈ ప్రణాళికను పాకిస్థాన్‌కు చెందిన మధ్యవర్తుల ద్వారా అందించారని తెలుస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య కొత్త చర్చలకు ఆతిథ్యమిచ్చేందుకు కూడా పాకిస్థాన్ ముందుకొచ్చింది. పశ్చిమాసియా ప్రాంతాల్లో ఇప్పటికే మోహరించిన సుమారు 50వేల మంది సిబ్బందికి తోడు మరో వెయ్యి మంది సైనికులను పంపేందుకు యూఎస్ సైన్యం సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ దౌత్యపరమైన చర్య చోటుచేసుకుంది. కాల్పుల విరమణ ప్రతిపాదనలతో పాటు 2 మెరైన్ ఎక్స్‌పెడిషనరీ యూనిట్లను కూడా పశ్చిమాసియాకు పంపుతోంది అమెరికా. ఇవి సుమారు 5వేల మంది మెరైన్‌లు సహా వేల మంది సైనికులను తీసుకువస్తాయి. మరోవైపు.. ఇరాన్‌పై తమ సైనిక ఒత్తిడిని కొనసాగించాలని అమెరికాను పట్టుబడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా చర్యలు తీవ్ర విస్మయానికి గురిచేస్తున్నాయి. ఈ రీతిలో వాషింగ్టన్ కాల్పుల విరమణ ప్రణాళికను ముందుకు తెస్తుందని ఇజ్రాయెల్ ఊహించలేదని మీడియా కథనాలు నివేదిస్తున్నాయి. యుద్ధాన్ని ముగించేందుకు కఠినమైన షరతులను విధిస్తూ ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. అందులో యురేనియం శుద్ధిని నిలిపివేయడం, హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవడం సహా అమెరికా, ఇజ్రాయెల్ ప్రకటించిన యుద్ధ లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా కీలక చర్యలున్నాయి. ఇరాన్ తన ప్రస్తుత అణు సామర్థ్యాలను విచ్ఛిన్నం చేయడం. ఇరాన్ ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోమని హామీ ఇవ్వడం. ఇరాన్ భూభాగంలో యురేనియం సుసంపన్నం చేయడానికి అనుమతించక పోవడం.సుమారు 450 కిలోల యురేనియం నిల్వలో 60 శాతాన్ని అంతర్జాతీయ అణుశక్తి సంస్థకు అప్పగించడం. నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలోని అణు కేంద్రాలను కూల్చివేయడం. ఇరాన్ వ్యాప్తంగా ఐఏఈఏకు పూర్తి పారదర్శకత కల్పించడం. ఇరాన్ తన ప్రాంతీయ మధ్యవర్తిత్వ కార్యకలాపాలను నిలిపివేయడం. మిత్రపక్ష మిలీషియాలకు మద్దతును నిలిపివేయడం. హోర్ముజ్ జలసంధిని ప్రపంచవ్యాప్త రవాణాకు తెరిచి ఉంచడం. ఇరాన్ క్షిపణి పరిధిని, పరిమాణాలను పరిమితం చేయడం. భవిష్యత్తులో క్షిపణి వినియోగం కచ్చితంగా ఆత్మరక్షణకు మాత్రమే వినియోగించడం. పైన పేర్కొన్న పలు కీలక ప్రతిపాదనలతో కూడిన కాల్పుల విరమణ ప్రణాళికను ఇరాన్‌కు అమెరికా పంపినట్టు సమాచారం.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

### నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల -పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా

### కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు -ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి

**జగిత్యాల,మార్చి 25,ప్రజావినికిడి**

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్దంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్



కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. రాహుల్ గాంధీ ఫాంచ్ న్యాయ్ అని రాజ్యంగం పట్టుకొని తిరుగుతే ఇక్కడ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారన్నారు. ఈ వయస్సులో నేను పార్టీ మారి ఎం చేస్తాను. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో తలదూర్చితే నేను ఎలా భరిస్తాను. నేను ఇరవై మాసాలు ఓపిక పట్టాను. కాంగ్రెస్ పార్టీలో నన్ను అడుక్కునే స్థాయికి పట్టుకొచ్చారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షుడు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొక్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సపహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్లు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయస్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్-జై సంవిధాన్-జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పడం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

**అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తాం**

**స్వాధీనం చేసుకోని ఇళ్లకు కొత్తవారికి కేటాయిస్తాం**

**ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి**

గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. శాసనసభలో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే, ఆ ఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ అసంపూర్తి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. ఇక గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లను ఇప్పటికీ లబ్దిదారులు స్వాధీనం చేసుకోలేదని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్దిదారులకు మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేయగా, అందులో 6 వేల మంది ఇళ్లను ఆక్యూపై చేసుకున్నారని చెప్పారు. మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్దిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎంత ఖర్చు అయినా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా త్వరలో లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలో హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

99 రోజుల ప్రణాళికలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు కేటాయిస్తామని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎన్ని ఉన్నాయి? వాటిలో ఎన్ని పూర్తయ్యాయి? ఇంకా ఎన్ని పూర్తి కావాల్సి ఉందనే దానిపై తమ వద్ద సమాచారం ఉందన్నారు. ఎమ్మెల్యే కె. వెంకటరమణా రెడ్డి జోక్యం చేసుకుంటూ.. ఇందిరమ్మ ఇల్లు మంచి పథకమన్నారు. వీటి వల్ల పేదలకు లబ్ది జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కట్టిన డబుల్ బెడ్ రూం ఇల్లు నాసిరకంగా ఉండడంతో శిథిలావస్థకు చేరాయని విమర్శించారు. ఇప్పటికే పూర్తయి ఎవరికి కేటాయించని డబుల్ బెడ్ రూం ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి జోక్యం లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్రేటర్ హైదరాబాద్‌లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. ఇప్పటికే పూర్తయి.. ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వీలైనంత త్వరగా లబ్దిదారులకు అందజేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఖైరతాబాద్‌లో 5 ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టేందుకు శంకుస్థాపన చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వాటిని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించిందని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గుర్తు చేశారు. చిన్న చిన్న రిపేర్ల కారణంగా వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇంకా లబ్దిదారులకు అందజేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీని దృష్టిలో పెట్టుకుని డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ కమిటీలు చెప్పే వారికే ఇళ్లు ఇస్తామంటున్నారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. అల్లుడు వస్తే ఏడుంటడు, బిడ్డ వస్తే ఏడుంటడు అని గతంలో మాట్లాడిన కేసీఆర్.. గత పదేళ్ళలో అసలైన పేదలకు ఇళ్లు ఇవ్వలేదని బీఆర్ఎస్ అధినేతపై ఎమ్మెల్యే వంశీ కృష్ణ మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు సైతం కాలం చెల్లడంతో అవి శిథిలావస్థకు చేరాయని పేర్కొన్నారు. వారికి సైతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. జాయింట్ ఫ్యామిలీని రీ ఎంక్వరీ చేసి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వానికి ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు బ్జడెట్‌లో రూ. 5 వేల కోట్లు కేటాయించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇంకా పూర్తి కాని వాటికే ఈ రూ.5 వేల కోట్లు సరిపోవని చెప్పారు. వచ్చే ఏడాది కేటాయించిన ఇళ్లకు నిధులు ఎలా ఇస్తారంటూ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇంతలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని.. పల్లా రాజేశ్వర్ రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గానికి నాలుగున్నర లక్షల ఇళ్లు అన్ని పల్లా మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందన్నారు.

# సర్వేనెంబర్ 472/2 లో
# 20 గుంటలకు అద్దు బందులు ఏర్పాటు..


**దౌర్జన్యంగా అక్రమించాలని కుట్ర చేస్తున్నవారికి ఈ సర్వే నిదర్శనం..**

**న్యాయపరంగా కోర్టు ద్వారా నా భూమిని నేను స్వాధీనం చేసుకుంటా.. - కొట్కూరి సుభాష్ గౌడ్...**






**ప్రజావినికిడి, (శంషాబాద్):** శంషాబాద్ మండలం పిల్లోనిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 472/2 వివాదాస్పద స్థలంలో డి ఐ అబ్దుల్ మాజీజ్ ఆధ్వర్యంలో పోడి సర్వే నిర్వహించి రివ్యూ చేశారు. సుభాష్ గౌడ్ అనే వ్యక్తికి చెందిన 20 గుంటల భూమి గత కొంతకాలంగా వివాదాస్పదంగా మారింది.రెవెన్యూ అధికారులు కోర్టు ఆర్డర్ ప్రకారం ఇంతకుముందే పోడి సర్వే నిర్వహించి ఆ భూమి తో పాటు మరికొంత భూమి తనదని చెప్పుకుంటున్న రవి నాయక్ కుటుంబం భూమి చుట్టూ సిమెంట్ పలకలతో ప్రహరీ నిర్మించి ఒక పక్కన గేటు ఏర్పాటు చేయడం జరిగింది అయితే ఈ రోజు కోర్టు ఆర్డర్ ప్రకారం సర్వే చేయడానికి వచ్చిన



డిఐతో పాటు మిగతా సిబ్బంది మరొకసారి సర్వే చేసి ఆ భూమి లో 20 గుంటలు సుభాష్ గౌడ్ చెందినదని సూచిస్తూ ఆ కాంపౌండ్ వాల్ సిమెంట్ బ్రిక్స్ కు గుర్తులు వేశారు సర్వే సిబ్బంది గేటు లోపలికి వెళ్లి ఆ 20 గుంటలకు సంబంధించిన సర్వేలో వచ్చిన ప్రకారం రాళ్లు పెట్టి గుర్తులు ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా సుభాష్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ,

న్యాయపరంగా తనకు చెందిన భూమిని అద్దు బందులు ఏర్పాటు జరగాయి సప్లమెంటరీ సేతువారి జరిగినది.రవి నాయక్ కుటుంబం కావాలని దౌర్జన్యంగా అడ్డుకుంటుందని ఈ విషయమై తాను చట్టపరంగా కోర్టును ఆశ్రయిస్తానని గ్రామస్థాయిలో రవి నాయక్ చేసే ఆగడాలను గుర్తించి తనకు స్థానికంగా న్యాయం చేయాలని వేడుకుంటున్నట్టు తెలిపారు.

## అధికారులు కొంచం
# దీని సంగతి చూడండి

**ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా సీఎస్కే ముఖద్వారం రోడ్డు పరిస్థితి**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డ్ గోల్డెన్ పార్క్ ప్రధాన రహదారిలో అభివృద్ధి పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఫరూక్ నగర్ హనుమాన్ దేవాలయం గోల్డెన్ పార్క్ నుండి సిఎస్కె విల్లాస్ వెళ్లే మెయిన్ రోడ్డులో బ్రిడ్జ్ నిర్మాణం కోసం గత నాలుగు నెలల క్రితం గుంత తవ్విన కాంట్రాక్టర్ పనులను పూర్తి చేయకుండా వదిలేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గుంతను అలాగే వదిలేయడంతో ప్రజలకు,స్కూల్ పిల్లలకు ఈ దారి ప్రయాణానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది.ముఖ్యంగా వర్షాలు పడుతున్న సందర్భంలో ఈ ప్రాంతంలో ప్రమాదం ఎక్కువగా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు పలుమార్లు కాంట్రాక్టర్ కు అడిగిన సరైన సమాధానం లేదు.దీని గురించి మున్సిపల్ అధికారులకు,ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెబుతున్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులైన వెంటనే స్పందించి పనులు పూర్తి చేసి రహదారిని సక్రమంగా మార్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయంపై మున్సిపల్ అధికారులు స్పందించి, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని పనులు త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

# రైతన్నలు అప్రమత్తంగా ఉండాలి

**రానున్న మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక**



**ప్రజావినికిడి,(షాద్‌నగర్):**నియోజకవర్గం వ్యాప్తంగా సాయంత్రం అకస్మాత్తుగా వర్షం కురవడంతో ప్రజలు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందారు.ఎండల తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ వర్షం కొంత ఊరటనిచ్చింది.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చల్లని గాలులతో వాతావరణం సుఖదాయకంగా మారింది.అయితే ఈ అకాల వర్షం రైతులకు మాత్రం ఆందోళన కలిగిస్తోంది.పంటలు కోత దశలో ఉన్న సమయంలో వర్షం పడటంతో ధాన్యం,కూరగాయల పంటలు నష్టపోయే అవకాశముందని రైతులు చెబుతున్నారు.

పొలాల్లో కోతకు సిద్ధంగా ఉన్న పంటలు తడిసిపోవడంతో దిగుబడిపై ప్రభావం పడే పరిస్థితి నెలకొంది.ముఖ్యంగా మామిడి తదితర తోటలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది.ఇంకా కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలు కూడా చోటుచేసుకున్నట్లు సమాచారం.లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికే ఇబ్బందులు పడుతున్నారు.

మొత్తంగా ఈ అకాల వర్షం ఒకవైపు ప్రజలకు ఉపశమనం కలిగించగా, మరోవైపు రైతులకు మాత్రం నష్టభీతిని మిగిల్చింది. అధికారులు పరిస్థితిని గమనిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వాతావరణ శాఖ రాబోయే మూడు రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తోంది. గ్రామాలలో రైతులు నష్టపోయిన తీవ్రతను అధికారులు అంచనా వేసి సమగ్ర నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించాలని,నష్టపోయిన పంటలకు తగిన పరిహారం అందించి రైతన్నలను ఆదుకోవాలని కోరుతున్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.కష్ట సమయంలో ప్రభుత్వ పరంగా ఆదుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలి.శిథిల వ్యవస్థకు చేరుకున్న ఇళ్ల కుటుంబాలకు ప్రత్యామ్నాయంగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## శ్రీరామ నవమి శోభాయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని హిందూ ఐక్యతను చాటాలి : నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**డోర్ వాహన స్టిక్కర్లు అందజేసిన హిందూ వాహినీ నాయకులు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో శ్రీరామ నవమి సందర్భంగా ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న శ్రీరామ శోభాయాత్రలో హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని హిందూ ఐక్యతను చాటాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.కోట్లాది హృదయాల్లో నివసించే ఆరాధ్య దైవం శ్రీరామ చంద్రుడు అని, ఆయన చూపిన ధర్మ మార్గం సమాజానికి శాశ్వత మార్గదర్శకం అని పేర్కొన్నారు.

హిందూ వాహినీ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ శోభాయాత్రకు సంబంధించిన డోర్ మరియు వాహన స్టిక్కర్లను ఈ రోజు హిందూ వాహినీ నాయకులు చెట్ల వెంకటేష్,శివ శంకర్,రాఘవేందర్,పసులోటి శ్రవణ్,రాజు,మహేష్ కుమార్,శ్రీనాథ్,శ్రీను, తదితరులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డికి అందజేశారు. అనంతరం నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి స్వయంగా తన వాహనంపై స్టిక్కర్ అతికించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మధ్యాహ్న బోజనాన్ని పర్శిలించిన సర్పంచ్, భరత్ కుమార్



**వాజేడు మార్చి 26,ప్రజావినికిడి**

గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీలో గల ఎంపీయుపిఎస్ స్కూల్లో మధ్యాహ్న బోజనం ఎలా వండుతున్నారో అని స్థానిక సర్పంచ్ భరత్ కుమార్ మంగళవారం పర్శిలించి పిల్లలు టీచర్లతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు తర్వాత స్కూల్లో తరగతి గదులు కలియతిరుతు పరిశీలించి పిల్లల హాజరు రిజిస్టర్ టీచర్స్ రిజిస్టర్లు పర్శిలించారు,



## మండలంలో అకస్మిక తనిఖీలు చేసిన జిల్లా విద్యశాఖ అధికారులు



**వాజేడు మార్చి 25,ప్రజావినికిడి** మండలంలో ఎంపియుపిఎస్. జగన్నాథపురం ఎంపిపిఎస్. చెరుకూరు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ములుగు జిల్లా ఎఎంఓ, శ్యాంసుందర్ రెడ్డి ప్యానల్ టీం డిఆర్పి. మధు ఎంపియుపిఎస్, జగన్నాథపురం పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎస్ ప్రోగ్రాం అమలవుతున్న తీరును పరిశీలించి విద్యార్థుల యొక్క ప్రగతిని ఒక్కొక్క విద్యార్థిని బోర్డుపై తెలుగు సరళ పదాలు సంయుక్త పదాలను చదివించడం జరిగింది అలాగే గణితంలో కూడా కూడికలు తీసివేతలు భాగారాలు చేయించారు విద్యార్థులు అందరూ కూడా మంచి సమాధానాలు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు.ఎఎంఓ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ నైపుణ్యాలను మెరుగుపరచడం కోసం ఈనెల 30,31వ తేదీల్లో ములుగులో సామర్థ్య సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు జగన్నాథపురం టీచర్లను అభినందించి విద్యార్థులకు ఇలాగే చదివేలాగా దృష్టి పెట్టాలని చెప్పారు ఈ కార్యక్రమంలో గౌరవ వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరరావు, జగన్నాథపురం ఎచ్ఎం. బాలాజీ సిఆర్పి.వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు

## దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలి

**రేవంత్ రెడ్డి మళ్లీ సిఎం కావడం కల్ల**

**అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలి: హరీష్ రావు**

**హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి**

రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం అవుతానని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. దమ్ముంటే సిద్ధిపేటలో తనపై పోటీ చేయాలంటూ రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. అసెంబ్లీ లాబీలో హరీష్ రావు చిట్‌చాట్‌లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తల్లకిందులుగా తపస్సు చేసినా రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కాలేరని అన్నారు.అసెంబ్లీ నిర్వహణపై కూడా ఆయన విమర్శలు చేశారు. సభను సమయానికి ప్రారంభించడం లేదని, టీ బ్రేక్ పేరుతో గంటల తరబడి వాయిదాలు వేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి రావడం, మంత్రుల సంసిద్ధత వంటి కారణాలతో సభను తరచుగా వాయిదా వేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష గొంతును నొక్కుతున్నారని ఆరోపించిన హరీష్, అసెంబ్లీని మరో వారంరోజుల పాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, రైతులు సహా అన్ని వర్గాలను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. డీలిమిటేషన్ వల్ల బీఆర్ఎస్‌కు మేలు జరుగుతుందని, మహిళా రిజర్వేషన్లను తమ పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు.

## పోచారం పీఎస్ పరిధిలో మల్కాజిగిరి కమీషనరేట్ పోలీసుల ఆకస్మిక వాహనాల తనిఖీలు

**నాకబందీ ని స్వయంగా పరిశీలించిన ఉప్పల్ జోన్ డిసిపి సురేష్ కుమార్**



**ప్రజావినికిడి, (ఘట్ కేసర్):**
మేడ్చల్ జిల్లా పోచారం ఐటి కారిడార్ పీఎస్ పరిధిలో గత రాత్రి మల్కాజిగిరి కమీషనరేట్ పోలీసులు ఆకస్మిక వాహనాల తనిఖీలను నిర్వహించారు ... పోచారం పీఎస్ లిమిట్స్ అన్నోజిగూడ ఫ్లైఓవర్ , వెంకటాపూర్ కమాన్ ప్రాంతాలలో రాత్రి పదకొండు గంటల వరకు జరిగిన తనిఖీ లలో వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా చెక్ చేసి పత్రాలను పరిశీలించారు . ఈ తనిఖీ లలో ఉప్పల్ జోన్ డిసిపి సురేష్ కుమార్ , మేడిపల్లి ఏసిపి మోహన్ కుమార్ లు స్వయంగా పాల్గొని తనిఖీ లను పర్యవేక్షించారు . మల్కాజిగిరి సిపి అవినాష్ మహంతి ఆదేశాల మేరకు నాకాబందీ నిర్వహించామనీ , ఇందులో భాగంగా సరైన పత్రాలు లేని , నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనాలను సీజ్ చేయడం జరిగిందని మేడిపల్లి ఏసిపి మోహన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం సీఐ రాజు వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ శంకరయ్య , ఘట్ కేసర్ డిఐ శ్రీనివాస్ , పది మంది ఎస్ఐ లు సహ వివిధ విభాగాలకు చెందిన యాభై మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరం నినదిద్దాం




**ప్రజా వినికిడి, (హిమాయత్ నగర్) :**
యుద్ధంతో ఎప్పుడు ప్రపంచ మానవళికి పరాభావమేనని, అణుశక్తి , ఆయుధాలు, కృతిమ మేధలు మానవ హననంలో భాగమని, అందుకే ప్రపంచ శాంతి కొసం ప్రతి ఒక్కరం నినదిద్ధామని పలువురు కవులు, కళాకారులు, నాయకులు పిలుపునిచ్చారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధాన్ని నిరసిస్తూ యుద్ధ వ్యతిరేక కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించనున్న యుద్ధ వ్యతిరేక ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ ర్యాలీకి మద్దతుగా తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో బుధవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో "యుద్ధం వద్దు " అనే అంశంపై కవి, గాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా అధ్యక్షతన జరిగిన ఈ రౌంట్ టేబుల్ సమావేశంలో యుద్ధ వ్యతిరేక కమిటీ నాయకులు, టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎ.కోదండరామ్ మాట్లాడుతూ ఇరాన్‌పై ఏలాంటి కారణం లేకుండా జరుగుతున్న ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే ప్రజలు మరింత తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్రంగా నష్టపోనుందని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర సహాయక కార్యదర్శి ఇటి నరసింహా మాట్లాడుతూ రష్యా, చైనా దేశాలకు అమెరికాను కనీసం లెక్క కూడ చేయడం లేదని, కాని మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఏదో బలమైన లోసుకు ఉన్న కారణంగా ట్రంప్‌కు లొంగిపోయ్యారన్న అనుమానం వ్యక్తం చేశారు. గతంలో వాజ్‌పేయ్ ప్రధాని గా ఉన్న సమయంలో, ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్న కాలంలో మన విదేశి వ్యవహారాల విధానం ఏ విధంగా ఉందో బిజెపితోపాటు ప్రజల్లో చర్చ జరగాలని, లేకపోతే అది దేశానికే ప్రమాదమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు కలిసి ప్రసంగించారు. ఇబ్బందులు పడడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్రంగా నష్టపోనుందని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర సహాయక కార్యదర్శి ఇటి నరసింహా మాట్లాడుతూ రష్యా, చైనా దేశాలకు అమెరికాను కనీసం లెక్క కూడ చేయడం లేదని, కాని మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఏదో బలమైన లోసుకు ఉన్న కారణంగా ట్రంప్‌కు లొంగిపోయ్యారన్న అనుమానం వ్యక్తం చేశారు. గతంలో వాజ్‌పేయ్ ప్రధాని గా ఉన్న సమయంలో, ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్న కాలంలో మన విదేశి వ్యవహారాల విధానం ఏ విధంగా ఉందో బిజెపితోపాటు ప్రజల్లో చర్చ జరగాలని, లేకపోతే అది దేశానికే ప్రమాదమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు కలిసి ప్రసంగించారు.

## ఈ-మొబిలిటీ విభాగంలో

# కేకేఎల్ గ్రూప్ తెలంగాణలో తొలి అడుగు

**హైదరాబాద్‌లో 'దండు'స్ ఈవీ కేకేఎల్ డీలర్‌షిప్ ప్రారంభం**





**ఎల్బీనగర్ మార్చి 25 / ప్రజావినికిడి**
ఈ-మొబిలిటీ రంగంలో అడుగుపెట్టిన 'కేకేఎల్ గ్రూప్' హైదరాబాద్‌లో తన తొలి డీలర్‌షిప్ 'దండు'స్ ఎలక్ట్రికల్ వెహికిల్స్'ను ప్రారంభించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ, కేకేఎల్ హైటెక్ ఈవీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ సి.ఎన్. గోపీనాథ్ రెడ్డి డీలర్‌షిప్‌ను ప్రారంభించారు. తెలంగాణ మత్స్యశాఖ చైర్మన్ ఎం. సాయికుమార్, కేకేఎల్ ఎండీ అడైకలం షణ్ముగం, డైరెక్టర్ డా. వెంకట కె. గంజాం పాల్గొని ప్రారంభించారు.
ఈ సందర్భంగా గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశం క్లీన్ మొబిలిటీ వైపు వేగంగా కదులుతోందన్నారు. భారతదేశంలో అతి పిన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ఈవీ మార్కెట్‌లో మంచి ఆసక్తి చూపుతోందని వివరించారు. కేకేఎల్ తెలంగాణలో అడుగుపెట్టడం ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి బలం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక సరఫరాదారులతో కలిసి అన్ని వయసుల వినియోగదారులకు సరిపోయే ఈవీలను అందిస్తూ ప్రయాణ విధానంలో మార్పు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గాయత్రినగర్‌లో, కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయం సమీపంలో ఈ షోరూమ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేకేఎల్ ఎండీ అడైకలం షణ్ముగం మాట్లాడుతూ, భారత్‌లో ఈవీ వ్యాపారానికి విస్తారమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ద్విచక్ర వాహన రంగం బలంగా కొనసాగుతుందని, కంపెనీ వృద్ధికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని వివరించారు. వినియోగదారుల్లో నిల్వ డిమాండ్ పెరుగుతోందని అన్నారు.
దేశంలో అతిపెద్ద ద్విచక్ర వాహన మార్కెట్లలో ఒకటైన తెలంగాణలో ఎలక్ట్రిక్ బైక్‌ల మార్కెట్ వేగంగా పెరుగుతోంది. హరిత రవాణా విధానాలకు రాష్ట్రప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోంది. సాంకేతిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు, వినియోగదారులకు అవగాహన పెరగడం ఈవీ వినియోగాన్ని పెంచుతున్నాయి. ప్రస్తుతం మొత్తం వాహన విక్రయాల్లో ఈవీల వాటా కేవలం 1% మాత్రమే. అందులో ఎక్కువ భాగం ద్విచక్ర వాహనాలదే. ఈ పరిస్థితి కొత్త డీలర్‌షిప్‌లకు వ్యాపార అవకాశాలను కల్పిస్తోంది. కేకేఎల్ మోడళ్లు అన్ని వయసుల వారి అవసరాలను తీర్చడమే కాకుండా వాణిజ్య వినియోగదారులకు అధిక ఆదాయం అందించే సామర్థ్యం కలిగి ఉందని సంస్థ పేర్కొంది. అమ్మకాల అనంతర సేవలు, విడిభాగాలు, యాక్సెసరీల విక్రయం కూడా డీలర్లకు ఆదాయవనరులుగా నిలుస్తాయి. సంస్థాగత, కార్పొరేట్ విక్రయాలపై కూడా ఈ సంస్థ దృష్టి పెట్టింది. తమిళనాడులోని సిర్కాళి కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కేకేఎల్, దక్షిణ భారతదేశ వ్యాప్తంగా డీలర్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది. సూపర్ బైక్స్, స్కూటర్లు, ఆటో లోడర్లు, ప్యాసింజర్ ఆటోలు, మినీ కార్లు, బస్సుల్లాంటి విభిన్న మోడళ్లను అందిస్తోంది. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, వికారాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం నగరాల్లో డీలర్‌షిప్‌లను ప్రారంభించాలని రూపొందించింది. 18కి పైగా ఓఈఎంలతో కలిసి 25 వేలకుపైగా ఈవీలను ఈ కంపెనీ విక్రయించింది. ఆటోమేషన్ ఇంజినీర్ అడైకలం షణ్ముగం నేతృత్వంలో సంస్థ అంతర్జాతీయస్థాయి సాంకేతికతను వినియోగిస్తూ ఉత్పత్తులు అభివృద్ధి చేస్తోంది. డైరెక్టర్ వెంకట కె. గంజాం మాట్లాడుతూ, 2026-27లో దక్షిణ భారతదేశంలో వందకు పైగా డీలర్‌షిప్‌లు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతి డీలర్ నెలకు 150 యూనిట్లు విక్రయించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. కంపెనీ అప్పులేమీ లేకుండా బలమైన ఆర్థిక స్థితిలో కొనసాగుతోందని డైరెక్టర్ అరుల్ శెట్టి వెల్లడించారు. కేకేఎల్ ప్రస్తుతం గ్రెటా, క్రెస్ట్, ఫించ్, స్పార్టన్, గ్రీన్ రైడర్, వెస్పర్ మోడళ్లను విడుదల చేసింది. ఈ వాహనాల ధరలు రూ.50,000 నుంచి రూ.1,50,000 వరకు ఉన్నాయి. లిథియం అయాన్ బ్యాటరీలతో ఆధునిక ఫీచర్లను అందిస్తున్నాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ ఫైజల్ అహ్మద్ మాట్లాడుతూ, అమ్మకాల అనంతర సేవలు, విడిభాగాలను త్వరితంగా అందించడం, తేలికపాటి బ్యాటరీలు వినియోగించడం ద్వారా వినియోగదారుల సంతృప్తిని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

## శంషాబాద్ లో ప్రజల దాహం తీర్చిందుకు మజ్జిగ కేంద్రాన్ని

# ప్రారంభించిన సామాజిక వేత్త సిద్దు రెడ్డి

**ప్రతిరోజు రూ 30 వేల ఖర్చుతో మజ్జిగా సరఫరా.**

**ప్రజావినికిడి, (శంషాబాద్):** మార్చి 25, శంషాబాద్ లో బాటసారులకు స్థానిక ప్రజలకు వేసవిలో ప్రజల దాహం తీర్చిందుకు మజ్జిగ సరఫరా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సామాజికవేత్త కందకట్ల సిద్దురెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పురపాలక పరిధిలో జాతీయ రహదారి, బస్ స్టాప్ పక్కన బుధవారం ఆరోగ్య ప్రదాయిని అయిన ఉచిత మజ్జిగ కేంద్రాన్ని తన స్నేహితుడు నాగరాజు తో ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త సిద్దు రెడ్డి మాట్లాడుతూ, శంషాబాద్ పట్టణంలో గత ఐదు సంవత్సరాలుగా మజ్జిగతో బాటసారిలకు దాహార్తిని తీర్చడం జరుగుతుందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా శంషాబాద్ పట్టణంలోని షాద్ నగర్ వైపు వెళ్లే బస్టాప్ వద్ద మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఇంకా నాణ్యమైన మజ్జిగను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు.



ప్రతిరోజు 7వేల నుండి 9వేల మంది బాటసారులు మజ్జిగ త్రాగానున్నట్లు తెలిపారు. అనేక సేవ కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందిన కందకట్ల సిద్దు రెడ్డి మరోసారి శంషాబాద్ పట్టణంలో ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు శంషాబాద్ పట్టణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారీ ఎండల నేపథ్యంలో ఉద్యోగస్తులు విద్యార్థులు, బాటసారులు, మజ్జిగను త్రాగి వెళ్లాలని సూచించారు. మజ్జిగ కేంద్రంలో రుచికరమైన నాణ్యమైన మజ్జిగను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి మాతృమూర్తి భారతమ్మ, సినీ నటులు ఇంద్రసేన బాలరాజ్, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ ఒకటి నుండి ఎస్ఐఆర్ ఇంటింటి ఓటర్ రివిజన్ ప్రక్రియ

## ఘట్ కేసర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ టి . వాణిరెడ్డి





**ప్రజా వినికిడి , ఘట్ కేసర్**
ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఎస్ఐఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) ఇంటింటి ఓటర్ రివిజన్ ప్రక్రియ ను నిర్వహించనున్నట్లు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్ కేసర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ టి. వాణిరెడ్డి పేర్కొన్నారు . మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ సర్కిల్ కార్యాలయంలో డిసి వాణిరెడ్డి అధ్యక్షతన స్పెషల్ఏప్రిల్ ఒకటి నుండి ఎస్ఐఆర్ ఇంటింటి ఓటర్ రివిజన్ ప్రక్రియ : ఘట్ కేసర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ టి . వాణిరెడ్డిఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఎస్ఐఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) ఇంటింటి ఓటర్ రివిజన్ ప్రక్రియ ను నిర్వహించనున్నట్లు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్ కేసర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ టి. వాణిరెడ్డి పేర్కొన్నారు . మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ సర్కిల్ కార్యాలయంలో డిసి వాణిరెడ్డి అధ్యక్షతన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఇందులో భాగంగా ఎన్నికల సంఘం నిర్వహించనున్న ఎస్ఐఆర్ కార్యక్రమం గురించి బిఎల్ఓ లు , బిఎల్ఏ లు , రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులకు ట్రైనర్లు నరేందర్ , సంజీవ అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ వాణిరెడ్డి మాట్లాడుతూ ... ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఏప్రిల్ ఒకటి నుండి ఎస్ఐఆర్ పేరుతో ఇంటింటి ఓటర్ రివిజన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఇందులో భాగంగా ప్రభుత్వ యంత్రాంగం నుండి బిఎల్ఓ లు ఇంటింటికి తిరిగి ఓటర్ లిస్టులో తప్పులను సరిచెయ్యడం , చనిపోయిన వారు , ఊరు వదిలి వెళ్లిన వారి వివరాలు అప్‌డేట్ చేయడం , అర్హులైన ఓటర్లను చేర్చడం వంటివి చేయడం జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఏఎంసి లతో పాటు ఘట్ కేసర్ డివిజన్ నుండి ముప్పయ్ మూడు మంది , పోచారం డివిజన్ నుండి ఇరవై ఏడు మంది , నాగారం డివిజన్ నుండి నలభై నాలుగు మంది వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు , మున్సిపల్ వివిధ విభాగాలకు చెందిన అధికారులు , సిబ్బంది హాజరయ్యారు . ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఇందులో భాగంగా ఎన్నికల సంఘం నిర్వహించనున్న ఎస్ఐఆర్ కార్యక్రమం గురించి బిఎల్ఓ లు , బిఎల్ఏ లు , రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులకు ట్రైనర్లు నరేందర్ , సంజీవ అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ వాణిరెడ్డి మాట్లాడుతూ ... ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఏప్రిల్ ఒకటి నుండి ఎస్ఐఆర్ పేరుతో ఇంటింటి ఓటర్ రివిజన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఇందులో భాగంగా ప్రభుత్వ యంత్రాంగం నుండి బిఎల్ఓ లు ఇంటింటికి తిరిగి ఓటర్ లిస్టులో తప్పులను సరిచెయ్యడం , చనిపోయిన వారు ,ఊరు వదిలి వెళ్లిన వారి వివరాలు అప్‌డేట్ చేయడం , అర్హులైన ఓటర్లను చేర్చడం వంటివి చేయడం జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఏఎంసి లతో పాటు ఘట్ కేసర్ డివిజన్ నుండి ముప్పయ్ మూడు మంది , పోచారం డివిజన్ నుండి ఇరవై ఏడు మంది , నాగారం డివిజన్ నుండి నలభై నాలుగు మంది వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు , మున్సిపల్ వివిధ విభాగాలకు చెందిన అధికారులు , సిబ్బంది హాజరయ్యారు .

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# పర్యాటక ప్రగతికి ప్రణాళికలు




## ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్‌తో ఏపీ పర్యాటక శాఖ ఎంఓయూ

## పర్యాటకుల కోసం హోటల్ గదులు, హోమ్ స్టేలను పెంచండి: చంద్రబాబునాయుడు



**అమరావతి మార్చి 25,ప్రజావినికిడి**
ఆంధ్రప్రదేశ్ ను కలినరీ టూరిజం హబ్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ తిరుపతిలోని ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ తో అవగాహనా ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో ఈ కీలకమైన ఎంఓయూ కుదిరింది. ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు-ఏపీ పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్‌లు ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.
తెలుగు రుచులను, వంటకాలను ప్రపంచానికి పరిచయం చేయటంతో పాటు ప్రాంతీయ ఆహార సంస్కృతిని చాటి చెప్పేలా ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ సహకారం అందించనుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌ను కలినరీ టూరిజానికి ఓ కీలకమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా ఈ ఎంఓయూ తోడ్పడనుంది.ప్రత్యేకించి కలినరీ విభాగంలో నైపుణ్యాభివృద్ధి కల్పన, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ నిర్వహించే ఫుడ్ ఫెస్టివల్స్, టూరిజం ఈవెంట్లను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తెలుగు వంటకాల రుచులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలియచేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీ హోటల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.
రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేలను అందుబాటు లోకి తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని వివరించారు.
క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు, నగరాల్లో జాతీయ, అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోం స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హోం స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి, ముంచింగిపుట్టు, గాంధీవనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం 10-15 ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్స్ పీరియన్స్ కేంద్రాల వద్ద కూడా ఈ తరహా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలలో అమ్యూజ్ మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచనలు జారీ చేశారు.

# పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి

## సోలార్ పవర్ పై డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి**
గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలన్న ఆలోచనను ప్రభుత్వం పరిశీలన చేస్తుందని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో గృహ ఉపయోగ, వ్యవసాయ రంగానికి సంబంధించి 81 గ్రామాల్లో ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తి పక్రియను చేపడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా 38,216 గ్రామాలు మరియు 16,078 వ్యవసాయ పంప్ సెట్ లకు సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. గృహ ఉపయోగ రూఫ్ టాప్ సోలార్ కింద పీఎం సూర్యగర్ ప్రభుత్వ బిజిలీ కింద 40, 349 గృహాల్లో టు కే సామర్థ్యం రూట్ ఆఫ్ సోలార్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు వ్యవసాయ సేవలు కింద పీఎం కుసుమ్ కాంపోనెంట్ సి కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా 16,708 వ్యవసాయ సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

---------

# నగరంలో ఒక్క ఇంటినైనా నిర్మించారా

## అసెంబ్లీలో తలసాని ప్రశ్న

**హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి**



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 28 నెలలు గడుస్తున్నా హైదరాబాద్ నగరంలో ఒక ఇంటినైనా నిర్మించలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. బుధవారం అసెంబ్లీలె ఇందిరమ్మ ఇళ్లపై చర్చలో ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కార్యక్రమంతో పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. 2.31 లక్షల ఇండ్లను మంజూరు చేసి 1.62 లక్షల ఇండ్లను నిర్మించామని, జంటనగరాల పరిధిలో 65 వేల ఇండ్లను లాటరీ విధానంలో పారదర్శకంగా లబ్దిదారులకు కేటాయించామని వెల్లడించారు. సనత్ నగర్ లోని ఐడీహెచ్ కాలనీలోనే మొట్టమొదట డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. నాటి గవర్నర్ నరసింహన్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను చూసి గొప్పగా అభినందించారని గుర్తు చేశారు.జంట నగరాలలోని బస్తీలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికంగా 70 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై విమర్శలు చేస్తున్న వారు తనతో వస్తే బీఆర్ఎస్ హయాంలో ఎంత గొప్పగా నిర్మించామో చూపిస్తామని సవాల్ విసిరారు.

-------------

# అరటి రైతులను ఆదుకోండి

## గిట్టుబాటు ధరలు కల్పించండి

## అరటి గెలలను వేసుకుని రైతులతో ర్యాలీ

## కడప కలెక్టరేట్ వద్ద ధర్నాకు యత్నం

## వైఎస్ షర్మిల డిమాండ్




**కడప,మార్చి 25,ప్రజావినికిడి**
అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల కోరారు. కోల్డ్ స్టోరేజీ సౌకర్యాల విషయంలో
ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని తెలిపారు.ఎన్నికల ముందు ప్రచారం కోసం మాత్రమే పులివెందులలో అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను జగన్ ప్రారంభించారని విమర్శలు చేశారు. అరటి రైతుల సమస్యలపై కూడా షర్మిల స్పందించారు. పంట నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కడపకు వచ్చిన వైఎస్ షర్మిల రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వ్యానులో అరటి గెలలు వేసుకొని ర్యాలీగా కడప కలెక్టరేట్ కు చేరుకున్నారు. పంట నష్టపోయిన అరటి రైతులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడారు. నిన్న పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని కసునూరు గ్రామంలో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నానన్నారు. రైతులు తమ దఅష్టికి తెచ్చిన సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ వివరించడం జరిగిందన్నారు. అకాల వర్షానికి అరటి తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. మన రాష్ట్రంలో అరటి 70 నుంచి 80 లక్షల వరకు పండిస్తున్నారని తెలిపారు. 58 శాతం రాయలసీమ నుండి అరటి పండుతోందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లేక కొట్టుమిట్టాడుతున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టన్ను 26 వేల రూపాయలు పలికిన అరటి ఈరోజు 6 వేల రూపాయల కన్నా తక్కువగా పడిపోయిందన్నారు. దేశంలోనే మన రాష్ట్రంలో బెస్ట్ క్వాలిటీ అరటి పంట సాగు అవుతుందని, ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేసుకుంటారన్న నమ్మకంతో రైతులు అరటి పంటను పండించారన్నారు. ప్రస్తుతం రేటు పడిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారన్నారు. రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు లేక ప్రాసెసింగ్ ఎ÷-లాంట్ లు లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ ఎ÷-లాంట్లు ఏర్పాటు చేయడంతోపాటు మార్కెటింగ్ సపోర్ట్ కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అరటికి కనీస గిట్టుబాటు ధర 12 వేల రూపాయలు కల్పించాలన్నారు. ధరల స్థిరీకరణ నిధులను రైతుల మేలు కోసం ఉపయోగించాలన్నారు. వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని వైయస్ షర్మిలారెడ్డి అన్నారు. పులివెందుల అరటి రైతులతో కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ ప్లాంట్ పూర్తిగా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు.
2023లో పులివెందులలో ప్రాసెసింగ్ ఎ÷-లాంట్ ప్రారంభించాలని చెప్పుకుంటున్నారన్నారు. ఆయన చెప్పిన మాటల్లో నిజం లేదన్నారు. అసలు నిజం ఏమిటంటే 2024 మార్చి 11న ఎన్నికల కోడ్ వచ్చే ముందు ప్రాసెసింగ్ ఎ÷-లాంట్ పనులు పూర్తిగా కాకపోయినా జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారన్నారు. ఏదైనా చెప్పితే అందులో నిజం ఉండాలన్నారు. కుటుంబ వ్యవహారాలు, ఆస్తులకు సంబంధించిన విషయం గురించి మా తల్లి విజయమ్మ ఎవరు మాట్లాడకండి అని చెప్పినా కూడా వైసిపి మాట్లాడుతుందని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని, మీరు మమ్మును టార్గెట్ చేస్తూ మాట్లాడితే మేము టా÷-గ్గ÷ట్ చేస్తామని సవాలు చేశారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ కోసం ప్రజల ఆందోళన

## ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్న వివేకానంద



**హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి** :పెట్రోల్, డీజీల్, గ్యాస్ అవసరాలకు అనుగుణంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై ప్రజలకు సరైన భరోసా ఇవ్వడం లేదని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేపీ వివేకానంద మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా స్టాక్స్ పెట్టుకుని ఉంటే ప్రజలు ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండేది కాదని స్పష్టం చేశారు. యూరియా కొరతతో రైతులు ఎలా ఇబ్బంది పడ్డారో ఇన్ని రోజులు చూశాం.. ఇప్పుడు ఇంధన కొరతను చూస్తున్నామని కేపీ వివేకానంద తెలిపారు. ఇంధన నిల్వలపై కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయం చేసుకోవడం లేదని విమర్శించారు. యుద్ధం జరుగుతున్న దేశాల్లో ఇబ్బంది లేదు కానీ.. యుద్ధం లేని దేశాలు మాత్రం ఇబ్బంది పడుతున్నాయని అన్నారు. ఇంధన కొరతను ఊహించలేకపోవడం వల్లే ఇప్పుడు ఈ సమస్యను ఎదుర్కొంటున్నామని అన్నారు. పెట్రోల్, డీజిల్ గ్యాస్ లేకపోతే పొద్దుగడవదని కేపీ వివేకానంద అన్నారు. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఒకరిపై మరొకరు నెపం మోపుతూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని సూచించారు.

# బస్సులు లేక ప్రజల ఇబ్బందులు


## అధికారులకు విన్నవించినా స్పందన లేదు -విశాఖలో ధర్నాకు దిగిన విద్యార్థి సంఘం




**విశాఖపట్టణం,మార్చి 25,ప్రజావినికిడి** : విశాఖపట్నం జిల్లాలో విద్యార్థులు, ప్రయాణికులు బస్సుల కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమస్యపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ స్థాయిలో బుధవారం ఆందోళన చేపట్టారు. గత మూడు నెలలుగా విద్యార్థుల నుండి పెద్ద ఎత్తున సంతకాల సేకరణ చేపట్టి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్, రవాణా శాఖ మంత్రికి పలుమార్లు వినతిపత్రాలు అందజేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు రీజనల్ మేనేజర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గాంధీ విగ్రహం నుండి ప్రారంభమై ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. వెంకటరమణ మాట్లాడుతూ ?. జిల్లాలో ఆర్టీసీ బస్సుల కొరత తీవ్రమైందని, దీని వల్ల విద్యార్థులు గంటల తరబడి బస్ స్టాప్‌లలో వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. బస్సులు తగిన సంఖ్యలో లేకపోవడంతో విద్యార్థులు తరగతులకు సమయానికి చేరుకోలేక క్లాసులు మిస్ అవుతున్నారని, అలాగే ఇంటికి తిరిగి వెళ్లడంలో కూడా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అలాగే విశాఖ ప్రజలు బస్సుల కొరతతో ఇబ్బందులు పడుతుండగా సుమారు 30 ప్రభుత్వ బస్సులను గీతం ప్రైవేట్ యూనివర్సిటీకి కాంట్రాక్ట్ ఇవ్వడం అన్యాయమని పేర్కొంటూ ఆ కాంట్రాక్ట్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు అజరు మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలను అమలు చేయడంలో చూపుతున్న శ్రద్ధను ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో చూపడం లేదని విమర్శించారు. విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి, ప్రత్యేక బస్సులు నడపాలి, నగరానికి తగిన విధంగా బస్సుల సంఖ్యను పెంచాలని, గీతం యూనివర్సిటీకి ఇచ్చిన కాంట్రాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జోన్ వారీగా బస్సులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ధర్నా స్థలానికి వచ్చిన ఆర్టీసీ రీజనల్ మేనేజర్ అప్పలనాయుడు విద్యార్థుల డిమాండ్లపై స్పందిస్తూ జూలై 1వ తేదీ నుంచి విశాఖ జిల్లాకు అదనంగా 100 బస్సులు ఏర్పాటు చేస్తామని, గీతం యూనివర్సిటీ కాంట్రాక్ట్‌పై ఉన్నతాధికారులతో చర్చించి రద్దు చేసే చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో విద్యార్థులు తమ ధర్నాను విరమించారు.

# చంద్రబాబు చీరాల పర్యటన రద్దు

**బాపటమార్చి 25,ప్రజావినికిడి**



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం చీరాల మండలం పర్యటన రద్దు అయిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా, చీరాల మండలంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనవలసియున్నది. అమరావతిలో మార్చి 28 న ఎపి ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఉండటంతో చీరాల పర్యటన రద్దు అయిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు

## కువైట్ విమానాశ్రయంపై ఇరాన్ దాడి



**టెహ్రాన్,మార్చి 25,ప్రజావినికిడి** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు రోజు రోజుకీ భీకర స్థాయికి చేరుకుంటున్నాయి. యుద్ధం మొదలైనప్పటికి నుంచి గల్ఫ్ దేశాలపై ఇరాన్ డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. తాజాగా కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా డ్రోన్ దాడికి పాల్పడింది. డ్రోన్ ఓ ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. బుధవారం తెల్లవారుజామున ఇరాన్‌కు చెందిన ఒక డ్రోన్లు కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా దాడులకు దిగాయి. అందులో ఒక డ్రోన్ విమానాశ్రయ పరిసరాల్లోకి దూసుకువచ్చి అక్కడే ఉన్న ఆయిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది.ఈ ప్రమాదం దాటికి ట్యాంకర్ పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. విమానాశ్రమం పరిసర ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేయడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ డ్రోన్లతో గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. తాజా దాడి కువైట్ భద్రతా వ్యవస్థలను అప్రమత్తం చేసింది. ఈ ఘటనపై కువైట్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మంటలు అదుపు చేసేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇరాన్ నుంచి వచ్చిన పలు డ్రోన్లు, క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగలేదని, కేవలం ఆస్తి నష్టం జరిగిందని కువైట్ సివిల్ ఏవియేషన్ అథారిటీ ధ్రువీకరించింది.

# ట్రంప్ మరో కీలక నిర్ణయం

## ఇరాన్ భూభాగానికి సమీపంలో దళాల మోహరింపు

## అందుబాటులో 2000 మంది ఎలైట్ బలగాలు

**వాషింగ్టన్,మార్చి 25,ప్రజావినికిడి** ఇరాన్‌తో శాంతి చర్చలు జరుగుతున్నట్లు చెప్పిన ట్రంప్.. మరో కీలక ఆదేశం ఇచ్చారు. ఇరాన్ భూభాగానికి సమీపంలో రెండు వేల మంది పారాట్రూపర్లను మోహరించారు. ఏ క్షణమైన వాళ్లు దాడికి పాల్పడే అవకాశాలు ఉన్నాయి. భూతల దాడులు చేస్తే తిప్పికొడుతామని ఇరాన్ చెబుతున్న నేపథ్యంలో.. పెంటగాన్ అధికారులు కొత్త ఆదేశాలు జారీ చేశారు. అమెరికన్ ఆర్మీలోని 82వ ఎయిర్‌బార్న్ డివిజన్‌కు చెందిన సుమారు 2000 మంది ఎలైట్ బలగాలు అందుబాటులో ఉండనున్నాయి.ఇరాన్ భూభాగానికి అతిసమీపంగా ఆ దళాలు మోహరించి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్ కథనాలు రాశాయి. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల లోపే విమానాశ్ర యాలను, ఎంబసీలను సీజ్ చేసే సత్తా ఈ దళానికి ఉంటుంది. వీలైనంత మందిని తరలించగలరు కూడా. ఈ వారం చివరలో మరో 2500 మెరైన్లు కూడా గ్రౌండ్ ఆపరేషన్ కోసం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఖర్గ్ దీవిలో ఉన్న ప్రధాన ఆయిల్ ఎగుమతి కేంద్రాన్ని సీజ్ చేయాలన్న ఉద్దేశంతో అమెరికా ఉన్నట్లు భావిస్తున్నారు. దీని కోసమే పారాట్రూపర్లు రెఢీ అవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌కు సమీపంగా వస్తే అమెరికా సైనికులను ఎలా ఎదుర్కోవాలో తమ దళాలకు తెలుసు అని ఇటీవల ఇరాన్ సీనియర్ మిలిటరీ అడ్వైజర్ అలీ అక్బర్ అహ్మదిన్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే.ఎయిర్‌బార్న్ డివిజన్ బేస్ నార్త్ కరోలినాలో ఉన్నది. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల్లోనే ఈ ప్రాంతం నుంచి టా÷-గ్గ÷ట్‌కు ఈ దళం వెళ్లగలదు. ఇమ్మిడియేట్ రెస్పాన్స్ ఫోర్స్(ఐఆర్ఎఫ్) అని కూడా ఈ దళాన్ని పిలుస్తారు. 2021లో ఈ దళం ఆఫ్ఘనిస్తాన్ ఆపరేషన్‌లో పాల్గొన్నది. ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా ప్రభుత్వం తమ ఆపరేషన్స్ నిలిపివేసిన సమయంలో.. హమిద్ ఖర్జాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ దళం వెళ్లింది.

# ఆయిల్ సంక్షోభంలో భారత్ !

**మార్చి 25,ప్రజావినికిడి**




మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారత్‌లో కరోనాలాంటి దుర్భర పరిస్తితులు రాబోతున్నాయని ప్రధాని మోడీ చేసిన హెచ్చరిక మనం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితిని సూచిస్తోంది. ఎందుకంటే గల్ఫ్ ఆయిల్ దక్కితే తప్ప ఇక్కడ బండి నడవని పరిస్థితులు ఉన్నాయి. దేశీయంగా మనం గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నా... సోలార్ విద్యుత్ పొందుతున్నా మనమింకా స్వయం సమృద్ధి సాధించలేక పోయాం. ఇప్పుడిప్పుడే సోలార్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాం. అయితే ఆయిల్‌కు ప్రత్నమ్నాయంగా మనం ఎదగడం లేదు. నేచరల్ గ్యాస్ లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. చమురు వినియోగంలో రవాణా రంగానిది ప్రథమ స్థానం. రవాణా కార్యకలాపాలలో సహజవాయువు వినియోగం ఆశించిన విధంగా పెరగలేదు. రైల్వేస్‌లో సైతం డీజిల్ వినియోగం ఎక్కువే అయినా 90శాతానికి పైగా రైల్వే లైన్లు విద్యుదీకరణ కావడంతో ఆ చమురు వినియోగం 62శాతానికి తగ్గింది. విద్యుదుత్పాదనలో సహజవాయువుకు ప్రాధాన్యం అంతకంతకూ పెరిగిపోతోంది. వ్యవసాయ రంగంలో సన్నకారు రైతుల సాగు బావులకు విద్యుత్ పంపు సెట్లు అందించడం ద్వారా గ్రామీణ విద్యుత్ సరఫరాకు ఊతమివ్వడం డీజిల్ వినియోగాన్ని తగ్గించడంలో భాగమే. అనేక రాష్ట్రాల్లో వ్యవసాయ పంపుసెట్లు ఇప్పటికీ డీజిల్‌పై ఆధారపడి ఉండగా ఎరువుల కర్మాగారాలు గ్యాస్ ఆధారితంగా ఉన్నాయి. ఎరువుల ఉత్పత్తికి అవసరమైన రసాయనాలు సైతం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి అవుతున్నాయన్న విషయం విస్మరించలేనిది. ఇరాన్‌తో యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందా అన్నది కూడా సందేహంగానే ఉంది. ట్రంప్ మూర్ఖత్వంపైనే యుద్ధం ముగింపు ఆధారపడి ఉంది. వెనిజులాను చెరపట్టినట్లుగా ఇరాన్‌ను చెరపట్టవచ్చన్న ట్రంప్ ఎత్తుగడలు ఫలించలేదు. ట్రంప్ అంచనాలు తలికిందులు అయ్యాయి. ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. వెంటనే ముగిసినా దాని తాలూకు నష్టాలు భరించి ముందుకు వెళ్లడానికి కనీసం ఓ ఐదారు నెలలు పడుతుంది. ఈ దశలో ఆయిల్ వాడకాలు తగ్గించుకోవడం మంచిది. దేశీయ ఉత్పత్తులను మాత్రమే వాడాలన్న నిబంధన రావాలి. దేశీయ వస్తువులను వాడేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలి. రైతులు పండించే పంటలకు తోడు,దేశానికి అవసరమైన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలి. దిగుమతులను తగ్గించుకోవడం లేదా నిలిపి వేయడం అసవరం. మధ్యప్రాచ్య దేశాలలో తరచూ యుద్ధ ఉద్రిక్తతలు నెలకొనడం పరిపాటి. ఈ దేశాల చమురు ఉత్పత్తులపై ఆధారపడ్డ దేశాలు, మరీ ముఖ్యంగా భారత్ యుద్ధ పరిస్థితులు తలెత్తిన ప్రతిసారీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటుంది. ఇప్పుడూ అదే జరుగుతోంది. అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఉత్పన్నమైన ప్రతిసారీ చమురు ధరలు పెరుగుతాయి. వెనువెంటనే ద్రవ్యోల్బణం ముమ్మరమవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి విఘాతం వాటిల్లుతుంది. రాజకీయ అంశాలకు తోడుగా సైనిక సమీకరణలు, దౌత్య వ్యవహారాల విభిన్న సవాళ్ళ మధ్య భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు దౌత్యపరంగా భారత్ తడబాటు లేకుండా నెగ్గుకు వస్తోంది. ఎక్కడ తప్పటడుగు వేసినా భారత ఆర్థిక వ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవల్సివస్తుంది. గోరుచుట్టుపై రోకటిపోటులా తాజా యుద్ధం కారణంగా చమురు ధరల పెరుగుదల, అలభ్యత వంటి ప్రతికూల పరిస్థితులలో భారత్ దెబ్బతింటోంది.. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇప్పటికే దాడి చేస్తున్నాయి. ప్రస్తుతం ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధ పరిణామాలను గమనిస్తుంటే ఇదంతా ప్రపంచ వినాశనానికి దారితీసేలా ఉంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ భయాలు చెలరేగిన ప్రతిసారీ చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రపంచంలో వస్తున్న ఒడిదుడుకుల దృష్ట్యా భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై భారత ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా బొగ్గు ఉత్పత్తిని పెంచింది. 1990వ దశకంలో సరళీకృత ఆర్థిక విధానాలతో పారిశ్రామికాభివృద్ధి ఇతోధికమయిన కారణంగా చమురు, సహజ వాయువు అవసరాలు మున్నెన్నడు లేని విధంగా పెరిగిపోయాయి. వాటి దిగుమతులపై ఆధారపడడమూ అనూహ్యంగా పెరిగిపోయింది. కీలకమైన విద్యుత్ ఉత్పత్తి రంగంలో కాలుష్యకారక వాయు ఉద్గారాలను నియంత్రించేందుకు బొగ్గు వినియోగాన్ని తగ్గిస్తూ క్రమేణా సహజవాయువు వినియోగాన్ని అధికం చేశారు. అయితే విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్న సహజవాయువు విదేశాల నుంచి దిగుమతి చేసుకునేదే కావడం గమనార్హం. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అనేది దిగుమతి చేసుకుంటున్న చమురు ధరలపై ఆధారపడి ఉన్నది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురును స్థానిక విపణిలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అరేబియా సముద్ర తీరస్థ ఎనిమిది దేశాలు భారత్‌కు చమురు సరఫరా చేస్తున్నాయి. అదే అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రాధాన్యమిస్తే మార్కెట్ ఆధిపత్య ధోరణితో వ్యవహరించే ఆ ఒక్క దేశంపై మాత్రమే ఆధారపడవల్సి ఉంటుంది. అయితే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసినా ముప్పు తప్పేలా లేదు. రేపు మరెలాంటి ముప్పు వస్తుందో చెప్పలేం. అందువల్ల భారత్ స్వయం సమృద్ధి దిశగా అడుగుల వేయాలి.

# విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

**భవిష్యత్‌పై స్పష్టత ఉండాల్సిందే**

**యువత స్వశక్తితో ఎదగడానికి ప్రయత్నించాలి**

**కుప్పం జాబ్ మేళాలో నారా భువనేశ్వరి**

**చిత్తూరు,వమార్చి 25,ప్రజావినికిడి**



విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని, భవిష్యత్తుపై స్పష్టత ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సూచించారు. యువత స్వశక్తితో ఎదగాలన్న ఆమె.. కష్టాన్ని నమ్ముకోవాలని, తద్వారా ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని చెప్పారు. కుప్పం నియోజకవర్గంలోని ఓ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జాబ్‌మేళాలో సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. 'నాడు విజన్ 2020.. నేడు విజన్ 2047. ఈ లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఒక నాయకుడిని నమ్మి ఓటేస్తే ఏం జరిగిందో గత ఐదేళ్లలో మనం చూశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట తప్పరు. ఓట్ల కోసం హామీలు ఇవ్వరు. ప్రజల కోసం నిలబడతారు. నేను ఏమి చేయగలనో అదే హామీ ఇస్తానని చంద్రబాబు నాతో ఎల్లప్పుడూ చెబుతూ ఉంటారు. ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు' అని భువనేశ్వరి పేర్కొన్నారు. ఇక తాను గృహిణిగా ఉంటూనే హెరిటేజ్ బాధ్యతలను సవాల్‌గా స్వీకరించానని భువనేశ్వరి చెప్పుకొచ్చారు. 'జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి. ప్రతిదానికీ అసంతృప్తికి లోనుకాకూడదు. కష్టపడి పనిచేస్తే ఎన్నో అవకాశాలు వస్తాయి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారు. మంచి ప్రయోజకులు కావాలని, భవిష్యత్తు బావుండాలని తాపత్రయపడతారు. పిల్లలు జీవితంలో ఉన్నతంగా స్థిరపడితే ముందుగా సంతోషించేది తల్లిదండ్రులే. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో నా కుమారుడు లోకేశ్ పెంపకం, చదువు బాధ్యతలు నేనే చూసుకున్నాను. ఏది మంచి, ఏది చెడు అనేది చెప్పి పెంచాను' అని సీఎం సతీమణి తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

# చమురుపైనే కాదు..

# కేరళ ఎన్నికలపైనా గల్ఫ్ యుద్ధ ప్రభావం

**మార్చి 25,ప్రజావినికిడి** ˇశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం కేరళ అసెంబ్లీ ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపనుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ప్రవాస కేరళీయుల భవిష్యత్తు అనిశ్చితిలో పడటంతో, ఈ అంశం ఇప్పుడు అక్కడి రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. యుద్ధ వాతావరణం కారణంగా గల్ఫ్ దేశాల్లోని ప్రవాసులు స్వదేశానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది.



గల్ఫ్ దేశాల్లో లక్షలాది మంది కేరళీయులు ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుత ఉద్రిక్తతల నడుమ వారి భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రవాసులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలమైందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అయితే, తాము కేంద్ర విదేశాంగ శాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని అధికార పక్షం స్పష్టం చేస్తోంది.ఈ సంక్షోభం కేవలం రాజకీయంగానే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపైనా పెను ప్రభావం చూపుతోంది. ప్రవాసులు పంపే నగదు రాష్ట్ర జీడీపీలో కీలక పాత్ర పోషిస్తుంది. యుద్ధం కారణంగా వారు ఉద్యోగాలు కోల్పోయి పెద్ద ఎత్తున తిరిగి వస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారం పడుతుందనే ఆందోళన నెలకొంది. మరోవైపు, ముడి చమురు ధరల పెరుగుదల వల్ల నిత్యావసరాల ధరలు పెరగడం కూడా ఓటర్లను ప్రభావితం చేస్తోంది.ఈ పరిణామాల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రవాసుల అంశాన్ని తమ ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నాయి. ప్రవాస కేరళీయుల కోసం ప్రత్యేక 'వార్ రూమ్' ఏర్పాటు చేస్తామని, యుద్ధం వల్ల తిరిగి వచ్చే వారికి పునరావాసం, ఉపాధి కల్పిస్తామని తమతమ మేనిఫెస్టోల్లో హామీలు ఇస్తున్నాయి. దీంతో పశ్చిమాసియా సంక్షోభం కేరళ ఎన్నికల ఫలితాలను నిర్దేశించే కీలక అంశంగా మారింది.

# తల్లిని చంపి ఇంట్లోనే పూడ్చిన కూతురు

## పోలీసుల దర్యాప్తులో అంగీకిరించన నిందితురాలు

**హైదరాబాద్,మార్చి 25,ప్రజావినికిడి**



నగరంలో దారుణం చోటుచేసుకుంది. ప్రేమ వ్యవహారానికి అడ్డుపడిందని తల్లిని ప్రియుడి సాయంతో కుమార్తె చంపేసింది. ఈ ఘటన నగరంలోని జవహర్‌నగర్ పరిధి కౌకూర్ భరత్‌నగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 10 నెలల క్రితం అంజు అనే మహిళ అదృశ్యమైంది. దీనిపై జవహర్‌నగర్ పీఎస్‌లో పెద్దకుమార్తె ఫిర్యాదు చేసింది. కుటుంబసభ్యుల ఫోన్‌కాల్స్‌ను పోలీసులు విశ్లేషించడంతో పాటు స్థానికులను విచారించారు. ఈ క్రమంలో తల్లిని చంపినట్లు చిన్న కుమార్తె ఇషిక అంగీకరించింది. ప్రియుడు మౌంటీరాజ్‌తో కలిసి ఈ హత్య చేసినట్లు వెల్లడించింది. ప్రియుడితో సహజీవనంపై తల్లి మందలించడంతో ఆమెను చంపి ఇంట్లోనే పూడ్చిపెట్టినట్లు తెలిపింది. దీంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# కర్నూలులో ఘోర రోడ్డు ప్రమాదం

## ప్రమాదంలో ఒకరు..సహాయక చర్యల వద్ద ఇద్దరు మృతి

**కర్నూలు,మార్చి 25,ప్రజావినికిడి** **మార్చి 25 (జర్నలిస్టు జర్నీ న్యూస్):**ందారు. తొలుత ఘటన జరిగిన ప్రదేశంలో ఒకరు మృతి చెందగా.. అక్కడ సహాయక చర్యలు కొనసాగుతుండగా జరిగిన మరో ప్రమాదంలో ఇద్దరు చనిపోయారు. నగరంలోని కృష్ణానగర్ వద్ద జాతీయ రహదారి వంతెనపై మంగళవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. తొలుత బైక్‌ను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న కుమ్మరి శేఖర్ మృతి చెందారు. ఈ క్రమంలో అక్కడ సహాయక చర్యలు కొనసాగిస్తున్న వారిని మరో లారీ ఢీకొట్టింది. దీంతో శరీన్‌నగర్‌కు చెందిన బండారి కన్నాతో పాటు మరో యువకుడు మృతి చెందారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనాలు సైతం దెబ్బతిన్నాయి. గాయాలపాలైన వారిని నగరంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తేనెటీగల దాడితో పరుగులు

## గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

**నంద్యాలమార్చి 25,ప్రజావినికిడి**



శ్రీశైలం డ్యామ్ వద్ద తీవ్ర విషాదం నెలకొంది. తేనెటీగల దాడిలో ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. పిల్లి వీరస్వామి(52) అనే స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్.. శ్రీశైలం డ్యామ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్నారు. విధుల్లో ఉండగా వీరస్వామిపై తేనెటీగలు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాయి. విపరీతంగా కుడుతుండడంతో తప్పించుకునే ప్రయత్నం చేశాడు.. దాడి నుంచి తప్పించుకునే క్రమంలో పరుగులు తీశారు. ఒక్కసారిగా గుండెపోటు రావడంతో మృతిచెందారు. కానిస్టేబుల్ మృతి బాధిత కుటుంబం, డిపార్ట్‌మెంట్‌లో తీరని శోకాన్ని మిగిల్చింది.



# అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టిన బ్యూటీ

టీమ్ ఇండియా స్టార్ ఆల్-రౌండర్ హార్దిక్ పాండ్యా సోదరుడు, ఆర్సీబీ స్టార్ ఆటగాడు క్రునాల్ పాండ్యా పుట్టినరోజు సందర్భంగా (మార్చి 24) పలువురు క్రికెటర్లు శుభాకాంక్షలు తెలిపారు. అయితే బర్త్‌డే రోజు సొంత తమ్ముడి వల్లే క్రునాల్ కలత చెందాడని అంటున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభం కాబోతోంది. ఇప్పటికే పాండ్యా బ్రదర్స్ తమ జట్లతో కలిసి ప్రాక్టీస్ మొదలెట్టేశారు. అయితే క్రునాల్ పాండ్యా పుట్టినరోజు సందర్భంగా తమ్ముడు హార్దిక్ పాండ్యా శుభాకాంక్షలు తెలపకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. వారిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయని చర్చ జరుగుతోంది.క్రునాల్ పాండ్యా పుట్టినరోజున, అతని భార్య పంఖురి శర్మ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ షేర్ చేసి అతనికి శుభాకాంక్షలు తెలిపారు. "నీ మనసు, నీ ప్రేమ, అన్నీ నాకు తెలుసు. ఆ విషయాన్ని నీకు గుర్తు చేయాలను కుంటున్నాను. నువ్వు చాలా అందమైన జీవితాన్ని గడిపావు. కుటుంబం, క్రికెట్‌తో సహా ప్రతీదాన్నీ నువ్వు ప్రశాంతంగా, ధైర్యంగా నిర్వహిస్తావు," అని పంఖురి శర్మ పోస్ట్ చేసింది. భార్య పంఖురి శర్మ పెట్టిన ఎమోషనల్ పోస్ట్‌కు భర్త కృనాల్ పాండ్యా కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఈ క్రమంలో కృనాల్ పాండ్యా సోదరుడు హార్దిక్ పాండ్యా అసలు ఎక్కడున్నాడనే ప్రశ్న తలెత్తుతోంది. ఎందుకంటే ప్రతి ఏటా కృనాల్ పాండ్యా పుట్టినరోజున అందరూ సంతోషంగా కలిసి ఉంటారు. కానీ ఈసారి హార్దిక్ పాండ్యా కనీసం విషెస్ చెప్పలేదని ఫ్యాన్స్ అంటున్నారు. హార్దిక్ పాండ్యా వదిన పంఖురి శర్మ పోస్ట్ చేసిన ఫోటో తర్వాత, 'హార్దిక్ పాండ్యా ఎక్కడ', 'అతను క్రునాల్ పాండ్యాకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఎందుకు చెప్పలేదు' వంటి ప్రశ్నలను అభిమానులు అడుగుతున్నారు. ఈలోగా, హార్దిక్ పాండ్యా సోషల్ మీడియా ఖాతాలను కూడా పరిశీలించగా, అతను క్రునాల్ పాండ్యాకు ఒక్క శుభాకాంక్షలు కూడా చెప్పలేదని స్పష్టమవుతోంది. ఒకప్పుడు వాళ్లిద్దరూ తమ పుట్టినరోజులను కలిసి జరుపుకునేవారు. చాలా కార్యక్రమాలలో ఇద్దరూ కలిసే కనిపించేవారు. కానీ హార్దిక్ జీవితంలోకి మహికా శర్మ వచ్చినప్పటి నుండి, ఆ ఇద్దరు సోదరుల మధ్య మనస్పర్థలు వచ్చాయని వదంతులు వస్తున్నాయి. పాండ్యా సోదరుల మధ్య పెద్ద గొడవ జరిగిందని సోషల్ మీడియాలో చాలా చర్చ జరుగుతోంది. కానీ ఈ గొడవకు ఖచ్చితమైన కారణం తెలియరాలేదు.



# ధోనీతో పర్సనల్‌గా మాట్లాడతా..

**● టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ**

ఐపీఎల్ 2026 సీజన్ కౌంట్ డౌన్ కొనసాగుతున్న వేళ క్రికెట్ ప్రపంచంలో అభిమానులును ఓ ప్రశ్న వెంటాడుతోంది. అదే 'ఎంఎస్ ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ సీజనా' అనే ప్రశ్న ప్రతి ఒక్కరి మదిలో మెదులుతోంది. 44 ఏళ్ల వయస్సులో తన 19వ ఐపీఎల్ సీజన్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో ధోనీ రిటైర్మెంట్‌పై గత కొన్నాళ్లుగా ఊహాగానాలు వస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఈ విషయంపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.ధోనీ భవిష్యత్తు గురించి మీడియా ప్రతినిధులు సౌరవ్ గంగూలీని ప్రశ్నించగా.. ఆయన చాలా వ్యూహాత్మకంగా సమాధానమిచ్చాడు. "ధోనీ ఏం చేయాలో నేను ధోనీకే చెబుతాను కానీ మీడియాకు కాదు' అంటూ గంగూలీ స్పష్టం చేశారు. దీనిపై తానే స్వయంగా ఎంఎస్ ధోనీతో పర్సనల్‌గా మాట్లాడతానని దాదా సంకేతాలిచ్చాడు. దీంతో ధోనీ రిటైర్మెంట్ ప్లాన్ పై గంగూలీకి ముందే తెలుసా.. అనే చర్చ మొదలైంది.ప్రముఖ వ్యాఖ్యాత ఆకాష్ చోప్రా మాత్రం ఈ సీజనే ధోనీకి ఆఖరిదని బలంగా నమ్ముతున్నాడు. దీనికి ప్రధాన కారణం సంజూ శాంసన్ సీఎస్కేలోకి రావడం. సీఎస్కే రవీంద్ర జడేజా, సామ్ కరన్‌లను ఇచ్చి రాజస్థాన్ రాయల్స్ నుంచి సంజూ శాంసన్‌ను రూ.18 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే.

సంజూ శాంసన్ ఇప్పుడు ధోనీ వారసుడిగా సిద్ధంగా ఉన్నాడని.. వికెట్ కీపింగ్ బాధ్యతలు కూడా సంజూనే తీసుకునే అవకాశం ఉందని ఆకాష్ చోప్రా విశ్లేషించాడు. ఎంఎస్ ధోనీ కేవలం ఇంపాక్ట్ ప్లేయర్ గా మాత్రమే కనిపిస్తే.. ఇదే ఆయనకు వీడ్కోలు పలకడానికి సరైన సమయమని ఆకాష్ చోప్రా పేర్కొన్నాడు.ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ పూర్తి స్థాయిలో రుతురాజ్ గైక్వాడ్ టీంగా మారిపోయింది. జట్టు యాజమాన్యం కూడా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆయుష్ మాత్రే, ప్రశాంత్ వీర్ వంటి యువ ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంది. ఇటీవల జరిగిన 'ROAR 26' ఈవెంట్‌లో ధోనీ స్వయంగా సంజు శాంసన్, శివమ్ దూబేలను గౌరవించడం చూస్తుంటే.. నాయకత్వ బాధ్యతలను తన వారసులకు అప్పగించే ప్రక్రియ మొదలైందని స్పష్టమవుతోంది. ఎంఎస్ ధోనీ ఈ సీజన్ లో మెంటర్-కమ్-ప్లేయర్ పాత్రలో కనిపిస్తారా లేదా తనదైన శైలిలో హెలికాప్టర్ షాట్లతో కెరీర్‌ను ఘనంగా ముగిస్తారా అనేది మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది.

# దక్షిణాఫ్రికాదే టీ20 సిరీస్..

**- ఐదో టీ20లో న్యూజిలాండ్‌పై ఘన విజయం**



సొంత గడ్డపై న్యూజిలాండ్ జట్టుకు పరాభవం ఎదురైంది. 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను దక్షిణాఫ్రికా కైవసం చేసుకుంది. బుధవారం క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరిగిన ఐదో టీ20 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 33 పరుగుల తేడాతో న్యూజిలాండ్ జట్టుపై గెలుపొందింది. తద్వారా టీ20 సిరీస్‌ను 3-2తో గెలుపొందింది.ఐదో టీ20 మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 187 పరుగులు సాధించింది. సఫారీ బ్యాటర్లలో కానర్ ఎస్టర్‌హుయిజెన్ (75; 33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసకర హాఫ్ సెంచరీ చేశాడు. రూబిన్ హెర్మాన్ (39), వియాన్ ముల్డర్ (31), డయాన్ ఫోరెస్టర్ (21 నాటౌట్) రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో బెన్ సియర్స్ రెండు వికెట్లు పడగొట్టగా.. జాకరీ ఫౌల్క్స్, జోష్ క్లార్క్సన్ చెరో వికెట్ సాధించారు. అనంతరం 188 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ టీమ్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులకే పరిమితమైంది. న్యూజిలాండ్ బ్యాటర్లలో బెవోన్ జాకబ్స్ (36; 19 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించాడు. జేమ్స్ నీషమ్ (24), డేన్ క్లీవర్ (24) లు పర్వాలేదనిపించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్‌మాన్, గెరాల్డ్ కోట్జీ, వియాన్ ముల్డర్‌లు తలా రెండు వికెట్లు సాధించారు. కేశవ్ మహారాజ్ ఓ వికెట్ పడగొట్టాడు.

# ఆర్సీబీ నూతన ఛైర్మన్‌గా ఆర్యమన్ బిర్లా



ఐపీఎల్ చరిత్రలోనే ఓ సరికొత్త అధ్యాయం మొదలైంది. క్రికెట్ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన జట్లలో ఒకటైన ఆర్సీబీ యాజమాన్యం మారింది. ఆదిత్య బిర్లా గ్రూప్ నేతృత్వంలోని కన్సార్టియం సుమారు 1.78 బిలియన్ డాలర్లు(రూ.16 వేల కోట్లకు పైగా) భారీ మొత్తాన్ని వెచ్చించి ఈ జట్టును కొనుగోలు చేసింది. బ్రిటన్‌కు చెందిన డయాజియో అనుబంధ సంస్థ 'యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్' నుంచి ఆర్సీబీ పురుషుల, మహిళల జట్లపై పూర్తి 100 శాతం వాటాను ఈ కన్సార్టియం సొంతం చేసుకుంది. ఈ భారీ ఒప్పందంతో ఐపీఎల్ జట్ల విలువ ఒక్కసారిగా ఆకాశాన్ని తాకింది.ఈ కీలక మార్పు తర్వాత ప్రఖ్యాత పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా కుమారుడు ఆర్యమన్ బిర్లా(28) ఆర్సీబీ నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆర్యమన్ బిర్లా కేవలం వ్యాపార కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి మాత్రమే కాదు.. ఆయనకు క్రికెట్‌తో అనుబంధం ఉంది. మధ్యప్రదేశ్ తరపున ఫస్ట్-క్లాస్ క్రికెట్ ఆడిన అనుభవం ఆర్యమన్ బిర్లాకు ఉంది. ఈడెన్ గార్డెన్స్‌లో బెంగాల్ జట్టుపై సెంచరీ సాధించిన రికార్డు కూడా ఆయన పేరిట నమోదైంది. ప్రస్తుతం ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్‌తో కలిసి గతంలో ఆయన డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం విశేషం.ఆర్యమన్ బిర్లా ప్రయాణం చాలా ఆసక్తికరంగా సాగింది. 2018 ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆయనను రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే ఆ సమయంలో ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం కూడా రాలేదు. 2020లో తీవ్ర మానసిక ఒత్తిడి కారణంగా క్రికెట్ నుంచి విరామం తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ తనను తాను అర్థం చేసుకోవడానికి ఆ విరామం తీసుకున్న ఆర్యమన్ బిర్లా.. ఇప్పుడు తన తండ్రి వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపిస్తూనే.. ఏకంగా ఓ ఐపీఎల్ జట్టుకే అధిపతిగా తిరిగి రావడం క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ కొనుగోలులో ఆదిత్య బిర్లా గ్రూప్‌తో పాటు టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్, అమెరికాకు చెందిన డేవిడ్ బ్లిట్జర్ 'బోల్డ్ వెంచర్స్', బ్లాక్‌స్టోన్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ భాగస్వాములుగా ఉన్నాయి. క్రీడలు, మీడియా, వ్యాపార రంగాలలో ఉన్న అనుభవాన్ని రంగరించి ఆర్సీబీని అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టాలని వీరు భావిస్తున్నారు. ఆర్సీబీ ఎదుగుదలలో భాగస్వామి కావడం తన అదృష్టమని ఆర్యమన్ బిర్లా పేర్కొన్నారు.

# రాజస్థాన్ రాయల్స్ వాటా దక్కించుకున్న షేన్ వార్న్



రాజస్థాన్ రాయల్స్ విక్రయంతో ఆస్ట్రేలియా దిగ్గజం, దివంగత క్రికెటర్ షేన్ వార్న్ కుటుంబానికి భారీ జాక్‌పాట్ తగిలింది. ఫ్రాంచైజీ విక్రయించగా వచ్చిన మొత్తంలో వార్న్ ఫ్యామిలీకి 3 శాతం వాటా దక్కనుంది. దీంతో అతడి కుటుంబానికి రూ.400ం కోట్లు దక్కనున్నాయి. 2008 ఐపీఎల్ తొలి సీజన్‌కుగానూ రాజస్థాన్ రాయల్స్ షేన్ వార్న్‌ను దక్కించుకుంది. అతడు 2008-2011 మధ్య కాలంలో నాలుగు సీజన్లపాటు రాజస్థాన్‌కు ఆడాడు. ఈ సమయంలో వార్న్ మొత్తం రూ.9.35 కోట్ల శాలరీ అందుకున్నాడు. అయితే శాలరీతోపాటు రాజస్థాన్‌కు ఆడినన్ని రోజులు ఫ్రాంచైజీ నుంచి ఏటా 0.75 శాతం వాటా దక్కించుకున్నాడు. అలా ఆర్ఆర్ తరపున నాలుగు సీజన్లు ఆడిన వార్న్‌కు మొత్తం 3 శాతం వాటా దక్కింది. గత 18ఏళ్లుగా వాటా అలాగే కొనసాగుతూ వచ్చింది. తాజాగా రాజస్థాన్ ఫ్రాంచైజీని విక్రయించారు. ఈ మొత్తం ఫ్రాంచైజీని అమెరికాకు చెందిన వ్యాపారవేత్త కల్ సోమానీకు చెందిన కన్సార్షియం రూ.15,300 కోట్ల ధరకు ఈ ఫ్రాంఛైజీని దక్కించుకుంది. దీంతో ఈ 3 శాతం వాటా విలువ కూడా అమాంతం పెరిగింది. అందులో సుమారు రూ.460 కోట్ల దాకా వార్న్ కుటుంబానికి అందుతాయని ప్రచారం సాగుతోంది. అయితే రాజస్థాన్ విక్రయం డీల్‌కు బీసీసీఐ ఆమోదం తెలుపాల్సి ఉంది.ఐపీఎల్ టైటిల్ అందుకున్న తొలి కెప్టెన్‌గా వార్న్ పేరిట అరుదైన రికార్డు ఉంది. తొలి సీజన్ (2008)లోనే రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అతడు జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. ఫైనల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై రాజస్థాన్ విజయం సాధించింది. ఆ సీజన్‌లో అతడు 15 మ్యాచ్‌ల్లో 19 వికెట్లతో రాణించాడు. ఆ తర్వాత మూడు సీజన్లపాటు ఐపీఎల్ ఆడాడు. 2011 తర్వాత ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. ఓవరాల్‌గా వార్న్ ఐపీఎల్‌లో 54 మ్యాచ్‌ల్లో 57 వికెట్లు పడగొట్టాడు.వార్న్‌కు ముగ్గురు పిల్లలున్నారు. ఒకవేళ రాజస్థాన్ నుంచి ఈ షేర్ దక్కితే అది తమ పిల్లలకు చేరే అవకాశం ఉంది. వార్న్ తన భార్య సిమోన్ కల్లహన్‌కు 2005లో విడాకులు ఇచ్చాడు. దీంతో వాళ్ల 10ఏళ్ల వివాహ బంధానికి తెరపడింది. ఇక 52ఏళ్ల వయసులో వార్న్ 2022 మార్చి 04న గుండెపోటుతో మరణించాడు.

# ఐపీఎల్ నుంచి బెన్ డకెట్ అవుట్: ఢిల్లీ క్యాపిటల్స్‌కు బిగ్ షాక్..



ఐపీఎల్ 2026 సీజన్ కౌంట్‌డౌన్ కొనసాగుతున్న వేళ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఇంగ్లండ్ స్టార్ ఓపెనర్ బెన్ డకెట్ వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంతో టోర్నమెంట్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడంతో బెన్ డకెట్ ఐపీఎల్ కెరీర్ ప్రమాదంలో పడింది.ఐపీఎల్ 2026 వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రూ.2 కోట్ల భారీ ధరకు బెన్ డకెట్‌ను కొనుగోలు చేసింది. టాపార్డర్‌లో జట్టుకు బలాన్నిస్తాడని భావించిన నేపథ్యంలో బెన్ డకెట్ అనూహ్య నిర్ణయాన్ని తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ సీజన్ కోసం డకెట్ తనను తాను శారీరకంగా, మానసికంగా సిద్ధం చేసుకోవాలని.. అందుకే ఈ సీజన్ ఆడటం లేదని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు.బీసీసీఐ గతేడాది ప్రవేశపెట్టిన కఠిన నిబంధనల ప్రకారం.. వేలంలో అమ్ముడుపోయిన ఏ విదేశీ ఆటగాడైనా, సరైన వైద్య కారణాలు లేకుండా టోర్నీ ప్రారంభానికి ముందు తప్పుకుంటే వారిపై రెండేళ్ల పాటు నిషేధం విధిస్తారు.

ఈ నిబంధన అమలైతే బెన్ డకెట్ ఐపీఎల్ 2026తో పాటు 2027, 2028 వేలంలో కూడా పాల్గొనే అవకాశం ఉండదు. బెన్ డకెట్ నేరుగా 2029 ఐపీఎల్ సీజన్‌లోనే మళ్లీ ఎంట్రీ ఇవ్వగలడు. గతంలో హ్యారీ బ్రూక్ కూడా ఇలాంటి చర్యలనే ఎదుర్కోవడం గమనార్హం.తన నిర్ణయంపై స్పందిస్తూ బెన్ డకెట్ భావోద్వేగపూరిత పోస్ట్ చేశాడు. "ఇది చాలా కఠినమైన నిర్ణయం. ఇంగ్లండ్ తరఫున ఆడటమే నా మొదట ప్రాధాన్యత. అంతర్జాతీయ సీజన్ కంటే ముందు నేను శారీరకంగా, మానసిక దృఢంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఢిల్లీ ఫ్రాంచైజీకి, అభిమానులకు కలిగిన ఇబ్బందికి క్షమాపణలు కోరుతున్నాను." అని బెన్ డకెట్ పేర్కొన్నాడు.

## జూనియర్ ఎన్టీఆర్ కోసం మొదట 'లవ్ స్టోరీ'..
### కొడాలి నాని ఎంట్రీతో మారిన కథ



టాలీవుడ్ మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్ అంటేనే హై-వోల్టేజ్ యాక్షన్ సీన్లు, పవర్ ఫుల్ డైలాగులు గుర్తొస్తాయి. జూనియర్ ఎన్టీఆర్ కెరీర్‌ను మలుపు తిప్పిన 'ఆది' సినిమా వెనుక ఉన్న ఒక కథ గురించి ఆయన తాజాగా వివరించారు. వినాయక్ తన కెరీర్ ఆరంభంలో తారక్ కోసం ఒక క్యూట్ లవ్ స్టోరీని సిద్ధం చేశారట. అప్పట్లో తారక్ ఇమేజ్‌ను బట్టి ఒక రొమాంటిక్ ఎంటర్టైనర్ తీస్తే బాగుంటుందని ఆయన భావించారట.వినాయక్ తారక్‌కు కథ చెబుతున్న సమయంలో అక్కడికి వచ్చిన కొడాలి నాని జోక్యం చేసుకుని.. "మా హీరోతో లవ్ స్టోరీ వద్దు. మాస్ జనాన్ని ఊపేసే ఒక పక్కా కమర్షియల్ సినిమా తీయండి" అని సూచించారట. ఆ మాట వినాయక్ ఆలోచనా దృక్పథాన్ని మార్చేసింది. వెంటనే లవ్ స్టోరీని పక్కన పెట్టి, రాయలసీమ ఫ్యాక్షన్ నేపథ్యంలో 'ఆది' కథను సిద్ధం చేశారట.'ఆది' సినిమాతోనే తారక్ ఒక కంప్లీట్ మాస్ హీరోగా ఎదిగారు. 'అమ్మ తోడు.. అడ్డంగా నరికేస్తా' అనే డైలాగ్ అప్పట్లో ఒక ఊపు ఊపింది. 2002లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడమే కాకుండా, వినాయక్ ను స్టార్ డైరెక్టర్‌గా నిలబెట్టింది.

# సీనియర్ హీరోల యంగ్ స్ట్రాటజీ!



టాలీవుడ్ లో ఇప్పుడు ఒక సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. ఒకప్పుడు సీనియర్ హీరోలు కేవలం అనుభవజ్ఞులైన దర్శకులతోనే పనిచేయడానికి మొగ్గు చూపేవారు. కానీ మారుతున్న ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా తమను తాము కొత్తగా ఆవిష్కరించుకోవడానికి సీనియర్ స్టార్లు యంగ్ డైరెక్టర్ల వైపు చూస్తున్నారు. ఈ యంగ్ స్ట్రాటజీ టాలీవుడ్‌లో సరికొత్త రికార్డులకు పునాది వేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి ఈ విషయంలో ముందు వరుసలో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు చిత్రంతో 400 కోట్ల వసూళ్లు సాధించి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటారు.తాజాగా చిరంజీవి దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ కల్ట్ చిత్రం చేయడానికి రెడీ అవుతున్నారు. దర్శకుడిగా శ్రీకాంత్ కు ఇది మూడవ చిత్రం మాత్రమే. అయినా అన్నయ్య ఎక్కడా వెనక్కి తగ్గలేదు. తన మార్క్ హిట్ ఇస్తాడు? అనే నమ్మకంతో ముందుకెళ్తున్నారు. ఈ చిత్రాన్ని నేచురల్ స్టార్ నాని సమర్పిచడం అన్కనది మరో ఎత్తు. ఈ ఛాన్స్ తో చిరంజీవి కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోని ఎనర్జీతో మరో సినిమా చేస్తున్నారని క్లారిటీ వచ్చేసింది. అలాగే నటసింహ నందమూరి బాలకృష్ణ కూడా పంథా మార్చుకున్నారు. వరుస హిట్లతో దూసుకుపోతున్న బాలయ్య తన 112వ సినిమా కోసం సరిపోదా శనివారం ఫేమ్ వివేక్ ఆత్రేయకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. క్లాస్ కథలు రాసే వివేక్ ఆత్రేయ బాలయ్య కోసం ఓ పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ క్రేజీ కాంబినేషన్ 2027 సమ్మర్ కానుకగా విడుదలయ్యే అవకాశం ఉంది. బాలయ్య మాస్ ఇమేజ్‌కు వివేక్ ఇంటెలిజెంట్ స్క్రీన్‌ప్లే తోడైతే బాక్సాఫీస్ వద్ద జాతరే. అక్కినేని నాగార్జున తొలి నుంచి కొత్త దర్శకులను ప్రోత్సహించడంలో ముందుంటారు. తాజాగా తన ప్రతిష్టాత్మక 100వ సినిమా బాధ్యతలను కోలీవుడ్ యంగ్ డైరెక్టర్ కార్తీక్ తంగవేలుకు అప్పగించిన సంగతి తెలిసిందే. దర్శకుడిగా కార్తీక్ కి పెద్దగా అనుభవం లేదు. తొలి సినిమా కూడా భారీ విజయం సాధించింది లేదు.కానీ నాగ్, కార్తీక్ కథను, మేకింగ్ ను నమ్మి ముందుకెళ్తున్నారు. ల్యాండ్ మార్క్ చిత్రాన్నే కార్తీక్ చేతుల్లో పెట్టారంటే యంగ్ మేకర్ ని కింగ్ ఎంతగా నమ్ముతున్నారు? అన్నది అద్దం పడుతుంది. నాగ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోయే చిత్రమవుతుందని అభిమానులంతా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. విక్టరీ వెంకటేష్ కూడా ఈ యంగ్ డైరెక్టర్ల రేసులో వెనుకబడలేదు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఆదర్శ కుటుంబం పూర్తి చేసిన వెంటనే తన ఫేవరెట్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో మరోసారి చేతులు కలపనున్నారు. ఈ చిత్రంలో నందమూరి కళ్యాణ్ రామ్ కూడా ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. దగుబాటి – నందమూరి హీరోలను ఒకే తెరపై చూపించడం అనీల్ కు ఇదే తొలిసారి. 2027 సంక్రాంతికి ఒక క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌ను అందించబోతున్నారు. మొత్తానికి టాలీవుడ్ సీనియర్ హీరోలు తమ అనుభవాన్ని యంగ్ డైరెక్టర్ల కొత్త ఆలోచనలతో జోడించి బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఈ మార్పు కేవలం వసూళ్లకే కాకుండా తెలుగు సినిమా పరిధిని పెంచడానికి కూడా దోహదపడుతోంది.

# దుల్కర్ సల్మాన్ గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించిన శృతి హాసన్

వెండితెరపై స్టార్ కిడ్స్‌గా అడుగుపెట్టిన శృతి హాసన్, దుల్కర్ సల్మాన్ తమకంటూ మంచి గుర్తింపును తెచ్చుకున్నారు. మరోవైపు, వీరి మధ్య చిన్నప్పటి నుంచే ఒక వింతైన స్నేహం ఉందన్న విషయం తాజాగా బయటపడింది. వీరిద్దరూ చెన్నైలోని ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారన్న వార్త అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న శృతి... దుల్కర్‌తో తనకున్న స్పెషల్ మెమొరీస్‌ను పంచుకున్నారు.తామిద్దరూ చెన్నైలోని రెండు వేర్వేరు ప్రముఖ పాఠశాలల్లో క్లాస్‌మేట్స్‌గా ఉన్నామని, స్టార్ కిడ్స్ అనే ఫీలింగ్ లేకుండా చాలా సాధారణంగా పెరిగామని శృతి చెప్పుకొచ్చారు. స్కూల్లో ఉన్నప్పుడు దుల్కర్ తనను 'సోంబి' అని పిలిచి ఆటపట్టించేవాడట. దానికి కారణం.. అప్పట్లో స్కూల్ ఫంక్షన్‌లో శృతి 'సోంబి' అనే పాటను పాడటమే. ఆ పాట విన్నప్పటి నుంచి దుల్కర్‌కు ఆమె పేరు 'సోంబి' అయిపోయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, స్కూల్లో ఉన్న చాలామంది పిల్లలకు ఆమె పేరు శృతి అని కూడా తెలియదట. కేవలం 'కమల్ హాసన్ కూతురు' అని మాత్రమే గుర్తుంచుకునేవారని నవ్వుతూ గుర్తు చేసుకున్నారు.చిన్నప్పుడు క్లాస్‌మేట్స్‌గా అల్లరి చేసిన ఈ ఇద్దరూ, ఇప్పుడు పవన్ సాదినేని దర్శకత్వంలో రాబోతున్న 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో కలిసి నటించబోతున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్టుపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. దుల్కర్ సల్మాన్ సరసన శృతి హాసన్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుందని సమాచారం.





# రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలి : పవన్ కల్యాణ్



'పెద్ది' సినిమా షూటింగ్ సమయంలో ప్రముఖ నటుడు రామ్‌చరణ్ గాయపడిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంపై ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. సినిమా చిత్రీకరణ సందర్భంగా రామ్‌చరణ్ గాయపడ్డారని తెలిసిందని పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు జనసేన పార్టీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసింది.రామ్‌చరణ్ హీరోగా, బుచ్చిబాబు దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30న విడుదల చేయాలని చిత్ర నిర్మాతలు భావిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. చిత్రీకరణ సందర్భంగా రామ్‌చరణ్‌కు స్వల్పగాయమైంది. ఆయన కంటి సమీపంలో చిన్న గాయం అయినట్లు తెలుస్తోంది. చిన్న గాయమేనని, కొన్నిరోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని తెలుస్తోంది. రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలని పలువురు ప్రముఖులు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.


# వయసు కాదు కెమిస్ట్రీ ముఖ్యం.. అక్షయ్ కుమార్

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన రాబోయే చిత్రం 'భూత్ బంగ్లా'లో కథానాయిక వామిక గబ్బితో నటిస్తున్న విషయంపై వస్తున్న విమర్శలకు స్పందించారు. తనకంటే వయసులో చాలా చిన్నవారైన హీరోయిన్లతో రొమాన్స్ చేయడంపై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చకు ఆయన ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. ఈ విమర్శలపై మాట్లాడుతూ.. సినిమాల్లో పాత్రల మధ్య కెమిస్ట్రీనే ప్రధానం తప్ప వయసు కాదని అక్షయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. కథ, దర్శకుడి విజన్ ప్రకారమే నటీనటుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. ఒక నటుడిగా విభిన్నమైన పాత్రలు పోషించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రేక్షకులు సినిమాను వినోద సాధనంగానే చూడాలని కోరారు.గత కొంతకాలంగా అక్షయ్ కుమార్ తన చిత్రాల్లో తన కంటే 20-30 ఏళ్లు చిన్నవారైన హీరోయిన్లతో నటిస్తున్నారని నెటిజన్లు విమర్శిస్తున్నారు. ఇప్పుడు ప్రియదర్శన్ దర్శకత్వంలో వస్తున్న 'భూత్ బంగ్లా'లో కూడా యువ నటి వామిక గబ్బి హీరోయిన్‌గా ఎంపికవడంతో ఈ చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. చాలా కాలం తర్వాత అక్షయ్ కుమార్, ప్రియదర్శన్ కాంబినేషన్‌లో హారర్ కామెడీ జానర్‌లో 'భూత్ బంగ్లా' చిత్రం రాబోతోంది. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'భూల్ భులైయా' తరహాలోనే ఈ చిత్రం కూడా ఉండబోతోందని ప్రచారం జరుగుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో అక్షయ్, వామికతో పాటు ప్రముఖ హాస్యనటులు పరేష్ రావల్, రాజ్ పాల్ యాదవ్ కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# హైదరాబాద్‌లో వెలసిన 'వారణాసి'..

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న ప్రతిష్మాత్మక చిత్రం 'వారణాసి'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఒక భారీ సెట్‌కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. పవిత్ర పుణ్యక్షేత్రమైన వారణాసిలోని గంగా నది తీరాన్ని, అక్కడి పురాతన కట్టడాలను తలపించేలా ఈ సెట్‌ను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రంలో ఒక కీలకమైన సన్నివేశాన్ని వారణాసి నేపథ్యంలో చిత్రీకరించేందుకు రాజమౌళి ఈ ఏర్పాట్లు చేస్తున్నారని సినీ వర్గాల సమాచారం. తన సినిమాలలో లొకేషన్లకు, సెట్టింగులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే రాజమౌళి, ఈసారి కూడా తన మార్క్‌ను చూపిస్తున్నారు. ప్రపంచ యాత్ర (గ్లోబ్ ట్రాటింగ్) నేపథ్యంలో సాగే అడ్వెంచర్ కథ అయినప్పటికీ, అందులో భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా వారణాసిని జోడించడం విశేషం.ఈ సినిమాలో మహేశ్ బాబు ఒక సాహసికుడి పాత్రలో కనిపించనున్నారు. ఇందుకోసం ఆయన ఇప్పటికే పొడవాటి జుట్టు, గడ్డంతో సరికొత్త మేకోవర్‌లో సిద్ధమయ్యారు. ఆయన న్యూ లుక్ ఫొటోలు కూడా గతంలో వైరల్ అయ్యాయి. ప్రస్తుతం తన పాత్రకు అవసరమైన ఫిజిక్ కోసం కఠినమైన శిక్షణ తీసుకుంటున్నారు. భారీ బడ్జెట్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613